




# విజయభాను








విశాఖపట్నం, గురువారం 26-12-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 93 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ప్రతీ ఇంటికీ

# మంచినీరందిస్తా



### 1329 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

### ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి

పులివెందుల : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం పులివెందులలో వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. పులివెందులలో రూ. 347 కోట్లతో నిర్మించనున్న వైఎస్సార్ ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. శంకుస్థాపనలకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. వాటర్‌గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందజేస్తామని తెలిపారు. మొత్తంగా రూ. 1329 కోట్లతో నియోజకవర్గంలో తొలి దశ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. 'నాన్నను అమితంగా ప్రేమించారు.. ఇప్పుడు నా వెన్నంటే ఉంటున్నారు. మీ బిడ్డగా రుణం తీర్చుకుంటాను' అని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. అలాగే పులివెందుల మినీ సచివాలయానికి రూ. 10 కోట్లు, ఇడుపులపాయ పర్యాటక సర్క్యూట్ కోసం రూ. 20 కోట్ల కేటయిస్తున్నట్టు సీఎం వైఎస్ జగన్ తెలిపారు. గండికోట రిజర్వాయర్ దిగువన 20 టీఎంసీల నిల్వతో డ్యామ్ నిర్మిచనున్నట్టు చెప్పారు. పులివెందులలో మోడల్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. అంతకుముందు పులివెందుల సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం వైఎస్ జగన్ కుటుంబ సభ్యులు, ప్రజలతో కలిసి పాల్గొన్నారు.

**సీఎంచేసిన శంకుస్థాపనలు**

- రూ.347 కోట్లతో వైఎస్సార్ ప్రభుత్వ వైద్య కళాశాల
- గాలేరు- నగరి సుజల స్రవంతి మెయిన్ కెనాల్ నుంచి అలవలపాడు ట్యాంక్, వేముల, వేంపల్లె మండలాలకు నీరందించే ఎత్తిపోతల పథకం.
- చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఎర్రబల్లె ట్యాంక్, లింగాల, పులివెందుల మండలాలతోపాటు వేముల మండలంలోని యురేనియం ప్రభావిత గ్రామాలకు నీరందించే ఎత్తిపోతల పథకం.
- పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ.100 కోట్ల నిధులతో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు
- రూ.65కోట్లతో పులివెందులలో తాగునీటి సరఫరాకు పైపుల లైన్ల నిర్మాణం
- వేంపల్లెలో రూ.63 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు
- నియోజకవర్గంలో 7 మార్కెటింగ్ గిడ్డంగులు, మార్కెట్ యార్ట్ ఆధునికీకరణ
- ఉద్యానవన పంటల కోసం కోల్డ్ స్టోరేజ్
- వెంపల్లి ఆస్పత్రిలో 30 పడకల నుంచి 50 పడకలకు పెంపు
- రూ.17.50 కోట్లతో ఇంటిగ్రెటేడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు..
- ఇక్కడ 14 రకాల ఆటలకు శిక్షణ
- 32 గ్రామ సచివాలయ భవనాలు
- జేఎన్‌టీయూలో రూ.20 కోట్లతో లెక్చరర్

తరువాయి 2లో..

## మౌనమే అటల్జీ ఆయుధం

### అటల్ విగ్రహావిష్కరణ .. ప్రధాని వాజ్‌పేయి



వార్త 2వ పేజీలో..

## సాహిత్యాన్ని పరిరక్షించేందుకు శరత్ సేవలు ప్రశంసనీయం

- తెలుగు పద్యం మనోజ్ఞం, మధురం, సుందరం
- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



గన్నవరం: ఘంటసాల పాడిన పాటలు, తెలుగు సాహిత్యాన్ని పరిరక్షించేందుకు శరత్ చంద్ర చేస్తున్న సేవలు ప్రశంసనీయమని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం

తరువాయి 2లో..

# విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

### పర్యాటకులకు ఇబ్బంది కలగకూడదు

### లోపరహితంగా శానిటేషన్ నిర్వహించాలి

### ఉత్సవ్ సమీక్షలో జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్



విశాఖ సిటీః ప్రతిష్మాత్మకమైన విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, పర్యాటకులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా, శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులకు ఆదేశించారు. ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహించనున్న విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లను బుధవారం స్థానిక ఆర్కే బీచ్‌లో ఆయన జీవీఎంసీ కమిషనర్‌తో కలిసి పలు జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఉత్సవాలను ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. వివిధ రంగాల ప్రముఖులు, ప్రజలు అత్యధికంగా పాల్గొననున్నందున ఏర్పాట్లకు సంబంధించిన అన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వేదిక, సీటింగ్, ప్రేక్షకుల గ్యాలరీ, లైటింగ్, సౌండ్ సిస్టమ్‌లకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రజలకు త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యం కల్పించాలని, శానిటేషన్ నిర్వహణ లోపరహితంగా ఉండాలని తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా తగు ప్రత్యామ్నాయ ఏర్పాటు గావించాలని, విద్యుత్ శాఖ ఇంజనీరు ఇన్చార్జిగా ఉండాలని తెలిపారు. బీచ్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను పూర్తిస్థాయిలో నిర్వహించాలని, ఉత్సవం జరిగే రెండు రోజులు రాత్రిపూట కూడా శానిటేషన్ పనులు

తరువాయి 2లో..

## ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అంగరంగవైభవంగా క్రిస్మస్ వేడుకలు..

వైఎస్సార్ కడప: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధులులేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం.. ఇవన్నీ జీసస్ తన జీవితం ద్వారా మానవాళికి ఇచ్చిన మహోన్నత సందేశాలని సీఎం జగన్ అన్నారు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయని ఆయన పేర్కొన్నారు.

**ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో..**

క్రిస్మస్ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పలు చర్చిల్లో ప్రముఖులు ప్రార్థనల్లో పాల్గొని భక్తులకు, ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

**కృష్ణా:** ఏసుక్రీస్తు పుట్టినరోజుకు గుర్తుగా భక్తిభావంతో కోట్లాదిమంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని మంత్రి కొడాలి నాని అన్నారు. ఆయన రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సాటి మనుషుల పట్ల స్వార్థాన్ని వీడి ప్రేమ కలిగి జీవించమని చెప్పిన యేసుక్రీస్తు, మానవజాతికి ఆదర్శమని మంత్రి పేర్నినాని తెలిపారు. ఆయన రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మానవాళికి జీసస్ సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం చూపించాలని ఆయన జీవితం ద్వారా మహోన్నత సందేశాలు ఇచ్చారని తిరువూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల క్షమాపణ గుణం

తరువాయి 2లో..

## భూమికి సమీపంగా గ్రహశకలం



హైదరాబాద్: భారీ గ్రహశకలం భూమికి సమీపంగా వెళ్లనున్నది. బాక్సింగ్ డే రోజున ఆ గ్రహశకలం భూ కక్ష్యకు దగ్గర నుంచి వెళుతుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. భూమికి సమీపంగా వెళ్తున్న ఆ ఆస్టరాయిడ్‌ను 2000 సీహెచ్59గా గుర్తించారు. ఆ గ్రహశకలం సుమారు 2034 ఫీట్ల వెడల్పు ఉన్నది. సుమారు

తరువాయి 2లో..

## బాలవికాస కేంద్రాలను మరింత పెంచనున్నాం

### టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి



విజయవాడ : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల వికాస కేంద్రం పాఠశాలల ద్వారా బాల, బాలికలకు సంప్రదాయాలు అలవర్చుకునేలా విద్యాబుద్ధులు నేర్పడం శుభపరిణామమని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల వికాస కేంద్రం పాఠశాల వార్షికోత్సవ

తరువాయి 2లో..






అనాథ పిల్లలకు మరియు పేద పిల్లలకు ఉచితంగా విద్యను బోధించినందుకు గాను పక్కి ఉమా మహేశ్వరరావు కు వుయ్ కేర్ యు గ్రూపు వారి అద్వర్యంలో తాళ్లవలస మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్‌లో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు అధినేత ఎన్.ఎ.రెడ్డితో పాటు గ్రూపు సభ్యులు క్రాంతి మేడుకొండూరు, వెంపాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మౌనమే అటల్జీ ఆయుధం

న్యూఢిల్లీ : మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి 95వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దివంగత నేతకు నివాళులు అర్పించారు. మూడు సార్లు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వాజ్‌పేయికి ఆయన మాటల కంటే మౌనమే శక్తివంతమైనదని ప్రధాని కొనియాడారు.

ఎప్పుడు మౌనం దాల్చాలి..ఎప్పుడు మాట్లాడాలి అనేది ఆయనకు తెలుసునన్నారు. వాజ్‌పేయికి నివాళులు అర్పిస్తూ ప్రధాని మోదీ చేసిన ట్వీట్‌లో ఓ వీడియోను పోస్ట్ చేశారు. వాజ్‌పేయికి నివాళులు అర్పిస్తూ దివంగత ప్రధానితో తాను పలు సందర్భాల్లో కనిపించిన ద ృశ్యాలను ఆ వీడియోలో పొందుపరిచారు. ఇక అంతకుముందు బుధవారం ఉదయం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోదీ సహా పలువురు నేతలు దివంగత నేత వాజ్‌పేయికి అటల్ సమాధి స్థల్‌ను సందర్శించి నివాళులు అర్పించారు. 1924, డిసెంబర్ 25న జన్మించిన వాజ్‌పేయి 1939లోనే ఆరెస్సెస్‌లో చేరారు.

ఆటల్ విగ్రహావిష్కరణ

మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి నిలువెత్తు విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం లక్నోలో ఆవిష్కరించారు. లక్నోలోని లోక్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన 25 అడుగుల వాజ్‌పేయి విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించి, ఆయనకు ఘన నివాళులర్పించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి మెడికల్ యూనివర్శిటీకి సైతం ప్రధాని శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశానికి వాజ్‌పేయి సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. అటల్‌జీ స్ఫూర్తిగా ముందుకు సాగుతామన్నారు.

# అసమాన దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం మాజీ ప్రధాని, భారతరత్న అటల్‌బిహారీ వాజపాయి



గాజువాక: భారతమాత ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని భారతరత్న అటల్‌బిహారీ వాజపాయి భారత ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివని గాజువాక భాజపా శ్రేణులు కొనియాడారు. బుధవారం షీలానగర్ భాజపా పార్టీ కార్యాలయంలో గాజువాక భాజపా శ్రేణులు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్‌బిహారీ వాజపాయి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా నాయకులు డా.కర్ణంరెడ్డి నర్శింగరావు, విశాఖ జిల్లా భాజపా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ డా.శేషుప్రసాద్, సీనియర్ నాయకులు బాటాశ్రీనివాస్‌లు మాట్లాడుతూ వాజపాయి ఆరుదశాబ్దాల రాజకీయ జీవితంలో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారని, అసమాన దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ప్రధానిగా ఉన్నకాలంలో దేశమంతటా జాతీయ రహదారులను పెద్ద ఎత్తున రూపోందించారని, దానిని కొనసాగిస్తు ప్రస్తు దేశ ప్రధాని నరేంద్రమోది ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ఆయన అడుగుజాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పార్వతీశ్వరరావు, నాగేశ్వరరావు, శంకరరావు, సిరసపల్లి నూకరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకా తిరుమల వెంకన్న ఆలయం నేటి రాత్రి నుంచి మూసివేత

పశ్చిమ గోదావరి: రేపు సూర్య గ్రహణం సందర్భంగా ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయాన్ని మూసివేయనున్నారు. ఈ రోజు రాత్రి 8 గంటల నుంచి రేపు మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఆలయ అధికారులు మూసివేయనున్నారు.

సంప్రోక్షణ అనంతరం రేపు మధ్యాహ్నం 3:30 గం నుంచి భక్తులకు స్వామివారి దర్శనం లభించనుందని ఆలయ ఈవో దంతులూరి పెద్దిరాజు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# సీఎంచేసిన శంకుస్థాపనలు



కాంప్లెక్స్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, వేంపల్లెలో డిగ్రీ , ఉర్దూ జూనియర్ కళాశాలలు, వేంపల్లెలో బీసీ బాలుర, బాలికల హాస్టళ్ల నిర్మాణాలు తదితర పనులకు ఏపీ సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపనలు చేశారు.



# శాంతి ప్రేమ కరుణలకు ప్రతీక క్రిస్టమస్ పండుగ




సింథియా/ములగాడ: శాంతి, ప్రేమ, కరుణలకు ప్రతీక క్రిస్టమస్ పండుగని మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో జీవీయంసీ 48వ వార్డులో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిభిరాలలో బుధవారం ఆమె పాల్గొని క్రిస్టమస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినం సంధర్భంగా సేవా శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తనకోసం కాకుండా ఇతరులకోసం జీవించేవారు కలకాలం చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. అనంతరం కేక్‌కట్‌చేసి వలంటీర్లకు పంచిపెట్టారు. ఈ సంధర్భంగా వాలంటీర్లు క్రైస్తవ గీతాలను ఆలపించారు. మద్యాహ్నం మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపాయి జన్మదినోత్సవం సంధర్భంగా సుపరిపాలన అంశంపై జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి ప్రసంగించారు. అనంతరం కౌమార సమస్యలపై, లైంగిక సమస్యలపై చైతన్యం కల్గిస్తూ వార్డులో ర్యాలీని నిర్వహించారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు వై.అనసూయాదేవి, వి.అంజలీదేవి, నదియ, సంధ్యారాణి, 250మంది వలంటీర్లు స్థానిక మహిళలు తదితరలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ వాజపాయి 95వ జయంతి వేడుకలు



సింథియా/ములగాడ: భారతమాత ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్‌బిహారీ వాజపాయి భారత ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివని పారిశ్రామికప్రాంత భాజపా శ్రేణులు కొనియాడారు. బుధవారం జీవీయంసీ 47వ వార్డు గాజువాక డిపో సమీపంలోని వివేకనంద విగ్రహం వద్ద రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు పాలిమేరశ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్‌బిహారీ వాజపాయి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా పొలిమేర శ్రీనివాసరావు మాట్లాడుతూ భాజపా ప్రధానిగా వాజపాయి చేసిన సేవలు మరువలేనివని, ప్రధానంగా దేశ జాతీయ రహదారి నిర్మాణంలో ఆయన చేసిన కృషి అధ్భుతంమని అన్నారు. అంతేకాకుండా భాజపా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని అన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, ఉత్తమ ప్రధానిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. అటువంటి మహొన్నతమైన వ్యక్తిని దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. ఆయన ఆశయసాదనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని, ఆయన అడుగు జాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు కె.విజయబాబు, జె.సుభ్రమన్యం, సి.హెచ్.సతీస్‌రెడ్డి, ఏ.విజయ, వి.ఈశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో రాజధానిని స్వాగతిస్తున్నా : నటుడు

విశాఖపట్నం: విశాఖపట్నం కేంద్రంగా కార్యనిర్వాహక రాజధాని, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని బుధవారం సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి స్పష్టం చేశారు. మద్రాసు రాష్ట్రంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు తర్వాత కర్నూలు నుంచి రాజధాని హైదరాబాద్‌కు తరలిపోవడంతో రాయలసీమ నష్టపోయిందనే భావం నుంచి ఇప్పుడు బయట పడుతున్నారని అన్నారు.

శ్రీకృష్ణ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో సూచించిన అంశాలను ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుపరుస్తున్నారని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# సాహిత్యాన్ని పరిరక్షించేందుకు శరత్ సేవలు ప్రశంసనీయం

ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో స్వర్గీయ ఘంటసాల ఏకలవ్య శిష్యుడు శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పద్య వైభవం కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని శరత్ చంద్ర బృందం ఆలపించిన పద్యాలు ఆద్యంతం తిలకించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అమ్మ పాలతో నేర్పిన, నాన్న వేలుతో చూపిన బాట తరతరాలకు వెలుగులు పంచేది మాత ృభాష అన్నారు. మన సాహిత్యాన్ని చదవాలి, అందులోని గొప్పదనాన్ని ఎలుగెత్తి చాటాలి అన్నారు. ప్రపంచంలో ప్రతి సంస్కృతిలోనూ ప్రత్యేకమైన పండుగలు, సంప్రదాయాలు ఎలాగైతే ఉంటాయో భాషకు కూడా అలాంటి ప్రత్యేకతలే ఉంటాయన్నారు. తెలుగు పద్యమంత మనోజ్ఞ, మధుర, సుందరమైనది మరే భాషలో లేదనడం అతిశయోక్తి లేదన్నారు. తెలుగు పద్యం తరతరాలుగా మనకు సంక్రమించిన పెద్దల ఆస్తిని తెలిపారు. తెలుగు భాషకే ప్రత్యేకతను, ఔన్నత్యాన్ని తెచ్చిన అద్భుతమైన ప్రక్రియ తెలుగు పద్యం అన్నారు. తెలుగు సంస్క ృతికీ, తెలుగు పద్యానికీ విడదీయలేని బంధం ఉందన్నారు. ప్రజలు, ప్రభుత్వాలు మాత ృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాతృభాష కళ్ళు లాంటివి, పరభాష కళ్ల జోడు లాంటిదని తెలిపారు. మాతృభాష పట్ల ప్రేమను పెంచుకోవడం అంటే ఇతర భాషలను నేర్చుకోవద్దని కాదని అన్నారు. తెలుగు పద్యాన్ని అమర గానం ద్వారా జీవింప చేసిన గాయకుల్లో ఘంటశాల వెంకటేశ్వరరావు ప్రథమ స్థానం అన్నారు. ఘంటసాల సంగీత కళాశాల స్థాపకుడుగా, ఘంటసాల స్వరామ ృత ధార పేరుతో యూట్యూబ్ ఛానెల్ నెలకొల్పిన వ్యక్తిగా శరత్ చంద్ర భావి తరాలకోసం పరిరక్షిస్తున్న తీరు అభినందనీయం అన్నారు.

తొలుత ట్రస్ట్‌లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వెంకయ్యనాయుడు నివాళులర్పించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి క్రిస్మస్ కేక్‌ని కట్ చేశారు. అనంతరం ట్రస్ట్‌లో విజయవాడ క్యాపిటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వెంకయ్య నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌లో వివిధ వ ృత్తి రంగాల్లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎన్. వి రమణ, ఎల్.నాగేశ్వరరావు, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మహేశ్వర్, రాష్ట్ర మంత్రి కొడాలి నాని, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, బిజెపి క ృష్ణాజిల్లా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

నిర్వహించాలని తెలిపారు. ఉత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో శ్రద్ధ వహించి పనులు నిర్వహించాలని తెలిపారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని కోరారు. ఫుడ్ కోర్టులు, స్టాళ్లు ఏర్పాట్లకు సంబంధించి పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. తదుపరి కలెక్టర్ కైలాసగిరి, వైయస్సార్ సెంట్రల్ పార్క్‌లను జీవీఎంసీ కమిషనర్ జి. సృజన, వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ కోటేశ్వరరావు లతో కలిసి సందర్శించారు. ఈనెల 28వ తేదీన ముఖ్యమంత్రి పాల్గొననున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపన తదితర పనులకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. జిల్లా కలెక్టర్ వారికి పలు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అంగరంగవైభవంగా క్రిస్మస్ వేడుకలు..

ఉండాలిని జీసస్ బోధించినట్లు ఆయన పేర్కొన్నారు. అదే విధంగా భక్తులు, ప్రజలకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. సెయింట్‌పాల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో ప్రతిపక్షనేత చంద్రబాబు, టీడీపీనేతలు పాల్గొన్నారు.

అనంతపురం: పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో వేలాది మంది విదేశిభక్తులు పాల్గొన్నారు.

నెల్లూరు:సెయింట్ జోసెఫ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు సాగుతున్నాయి. ఈ వేడుకల్లో మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు. మంత్రి అనిల్ కుమార్ భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రేమ, శాంతి, సంతోషాలతో కూడిన వెలుగులను ప్రజల జీవితాల్లో నింపేదే క్రిస్మస్ పండగని తెలిపారు.

చిత్తూరు: చిత్తూరు టౌన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే భక్తులకు, ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

గుంటూరు: జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పండగ సందర్భంగా ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. గుంటూరు, ఫిరంగిపురం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు పాల్గొన్నారు.

విశాఖపట్నం: జగదాంబ జంక్షన్ సెయింట్ అంథోని చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరుగతున్నాయి. ప్రత్యేక ప్రార్ధనలు, క్రైస్తవ భక్తిగీతలతో ప్రార్థన మందిరం కళకళలాడుతుంది. ఈ పార్థనల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆర్ధరాత్రి నుంచి చర్చిల్లో భక్తులు పార్ధనల్లో పాల్గొన్నారు. మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ప్రార్ధనల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కరీంనగర్ లుథర్, సీఎస్ఐ చర్చి, సికింద్రాబాద్ సెయింట్ మేరిస్ చర్చి, విజయవాడ గుణదల చర్చిలో జరుతున్న క్రిస్మస్ వేడుకల్లో భక్తులు వేలాదిగా పాల్గొని ప్రత్యేక పార్ధనలు చేస్తున్నారు.

మంచిర్యాల: సీఎస్ఐ చర్చిలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే దివాకర్ పాల్గొని.. భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. టాల మండలంలోని విజయనగరం? సీఎస్ఐ చర్చిలో జరగుతున్న క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు. ప్రజలు, భక్తులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కొత్తగుడెం సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో వేలాదిగా భక్తులు పాల్గొంటున్నారు.

## భూమికి సమీపంగా గ్రహశకలం

27 వేల మైళ్ల వేగంతో ఆ అంతరిక్ష రాయి ప్రయాణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఇది ఎంత వేగంతో వెళ్తోందంటే.. ఎఫ్-16 యుద్ధ విమానాల కన్నా 18 రేట్ల వేగంతో ఆ గ్రహశకలం ప్రయాణిస్తుంది. డిసెంబర్ 26వ తేదీన ఉదయం 7.54 నిమిషాలకు ఈ ఆస్టరాయిడ్ భూ కక్ష్యకు సమీపం నుంచి వెళ్లనున్నది. అయితే క్రిస్మస్, బాక్సింగ్ డే రోజు సెలవులకు ఎటువంటి ప్రమాదం లేదని సైంటిస్టులు చమత్కరించారు.

సీహెచ్59 ఆస్టరాయిడ్ భూమికి దాదాపు 45 లక్షల మైళ్ల దూరం నుంచి ప్రయాణిస్తుంది. అంటే చంద్రుడికి 19 రేట్లు ఎక్కువ దూరం నుంచి ఆ ఆస్టరాయిడ్ వెళ్తుందని నాసాకు చెందిన సెంటర్ ఫర్ నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ స్టడీస్ పేర్కొన్నది. వాస్తవానికి సీహెచ్59 ఆస్టరాయిడ్ అత్యంత ప్రమాదకరమైన గ్రహశకలం. కానీ దాని వల్ల మాత్రం ప్రస్తుతం ఎటువంటి ముప్పులేదని నాసా శాస్త్రవేత్తలు చెప్పారు. అది ప్రయాణిస్తున్న మార్గాన్ని గమనిస్తే, కనీసం మరో వందేళ్ల వరకు కూడా ఆ గ్రహశకలంతో భూమికి ఎటువంటి ప్రమాదం లేదని శాస్త్రవేత్తలు తెలిపారు. నాసాకు చెందిన సీఎన్ఈవోఎస్ సంస్థ దాదాపు 25వేల గ్రహశకలాలను ట్రాక్ చేస్తున్నది. ఇవన్నీ కనీసం 460 ఫీట్ల వెడల్పుతో ఉన్నవి. అయితే భూమికి సమీపంగా ప్రయాణిస్తున్న ఆబ్జెక్ట్‌లో కేవలం 35 శాతం మాత్రమే ప్రమాదకరమైనవని శాస్త్రవేత్తలు అంటున్నారు.

## బాలవికాస కేంద్రాలను మరింత పెంచనున్నాం

కార్యక్రమానికి వైవి సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. బాలవికాస కేంద్రాలు హిందూ ధర్మరక్షణకు దోహదపడుతున్నాయని, దళితులకు సైతం వేద, మంత్ర పఠనం నేర్పిస్తున్నట్లు వెల్లడించారు. అన్యమత ప్రచారం చేస్తున్నామంటూ మాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాల నిర్మాణాలకు ఇప్పటివరకు రూ. 5 లక్షలు ప్రభుత్వం వెచ్చిస్తుండగా, ఇప్పుడు దానిని రూ 7 లక్షల నుంచి రూ 10లక్షల వరకు పెంచనున్నట్లు వివరించారు. దళితవాడల్లో, గిరిజన ప్రాంతాల్లో దేవాలయాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటివరకు 500 దేవాలయాలను నిర్మించామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 115 బాల వికాస కేంద్రాలు ఉన్నాయని, వీటి సంఖ్య మరింత పెంచనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. చదువు రాని పెద్దలకు విద్య నేర్పాలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సంప్రదాయ విలువలు పెంపొందించేలా దార్మిక సదస్సులను ప్రతి నెలా ఒకటి చొప్పున నిర్వహిస్తామని సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క ృష్ణా జిల్లాలోని 8 మండలాలకు చెందిన బాల వికాస కేంద్రం పాఠశాల విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కశ్మీరులో పాకిస్థాన్ సైన్యం కాల్పులు... అమరుడైన భారత జవాను...

న్యూఢిల్లీ : పాకిస్థాన్ సైన్యం మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ-కశ్మీరులోని నియంత్రణ రేఖ వెంబడి రాంపూర్ సెక్టర్‌లో బుధవారం ఎటువంటి హెచ్చరికలు లేకుండా కాల్పులకు తెగబడింది. పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో భారత సైన్యానికి చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ ఒకరు అమరుడయ్యారు. బుధవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో ఉరిలోని హాజీపూర్ సమీపంలో, పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో, సామాన్య ప్రజలు నివసించే ప్రాంతాలపైకి షెల్స్ దూసుకెళ్ళాయి. ఈ దుర్ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడినట్లు అధికార వర్గాలు తెలిపాయి. పాక్ సైనికులను భారత సైన్యం దీటుగా ఎదుర్కొన్నట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- విద్యుద్దీపాలతో వివిధ అలంకరణలు
- చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు
- దివ్యప్రసాదాలు పంపిణీ
- క్రీస్తు సోదరులకు పాస్టర్ల ఆశీర్చనాలు



చోడవరం: చోడవరం పట్టణంతో పాటు మండలంలోని పలు చర్చిలలో క్రిస్మస్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గాంధీ గ్రామం ఆర్.సి.ఎం.చర్చిలో మంగళవారం రాత్రి నుంచి క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఏసు గీతాలను ఆలపించారు. అనంతరం ఫాదర్లు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి ఆశీర్వచనాలు అందచేశారు. కాగా క్రిస్మస్ సందర్భంగా మండలంలోని పలు చర్చిలు విద్యుత్ దీపాలతో అలంకరించి వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

# శాంతిదూత క్రీస్తు

### క్యాలెండర్ ఆవిష్కరణ .. ముఖ్య అతిథి వంశీకృష్ణ శ్రీనివాస్



సీతమ్మధార: 10వ వార్డు సీతమ్మధార క్రిస్ట్ ఫస్ట్ చర్చిలో క్రిస్మస్ సంబరాలు చాలా ఘనంగా కిరణ్ పాస్టర్ ఆధ్వర్యంలో జరుపబడ్డాయి.

కిరణ్ పాస్టర్, సత్యల సాగరిక, వెంకట్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిలుగా వంశీకృష్ణ శ్రీనివాస్ విచ్చేశారు. వంశీ చేతులు మీదుగా క్యాలండర్ ఆవిష్కరణ చేశారు. క్రిస్టయన్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ సీపీ నాయకులు 10వ వార్డు నాయకులు మెల్లి అప్పారావు, 9వవార్డు అధ్యక్షుడు అప్పరి గిరి, మహిళా అధ్యక్షులు వెంకటలక్ష్మి, వరలక్ష్మి, శిరీష, జోషిలా వెంకటలక్ష్మి, స్రవంతి, (వంశి అన్న సైన్యం) ధూళి రఘు, సిహెచ్.శేఖర్, శ్రీధర్, ఉమా, కె.కె. రాజు, చరణ్, రాహుల్, లక్ష్మణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



*పశ్చిమ శాసనసభ్యులు గణబాబు యునైటెడ్ చర్చ్, నరవ బ్రాంచ్ క్రిస్మస్ పండుగ ప్రార్ధనలో పాల్గొని అలాగే క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు గణబాబు ని దుశ్శాలువతో సత్కరించారు.*

# ఉత్తరాంధ్రుల కల్పవల్లి కనక మహాలక్ష్మి అమ్మవారు

### ఘనంగా మార్గశిర మాసోత్సవాలు

### గ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత




బురుజుపేట: నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవములు సందర్భంగా బుధవారం శ్రీ చక్రనవవర్నార్చన, లక్ష్మీ హోమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ నిర్వహించుట జరిగినది. అధిక సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మవార్ని దర్శించుకున్నారు. ప్రతి రోజు నిర్వహించు అన్నప్రసాద వితరణ నేడు 3,000 మంది భక్తులకు నిర్వహించుట జరిగినది. శ్రీ అమ్మవారు ధనలక్ష్మి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో బాగంగా నేడు కనకమహాలక్ష్మి అలంకారంతో దర్శనమిచ్చేదరు. సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా బుధవారం యు. కృష్ణ వారిచే సేక్సోఫోన్ కచేరి భక్తులను ఎంతగానో అలరించినది. ఇందులో బాగంగా నేడు ఇంద్రాణి రెడ్డి బృందంచే కూచిపూడి నృత్యం, శెట్టి జగ్గు నాయుడు వారిచే బామాకలాపం, కె. విద్యా వారిచే భక్తి సంగీతం ఏర్పాటు చేయడమైనది. నేడు సూర్య గ్రహణం సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని మూసి ఉంచి గ్రహణానంతరం సంప్రోక్షణ, పంచామృతాభిషేకం, సహస్ర ఘటాభిషేకం నిర్వహించి అనంతరం రాత్రి 7 గంటల నుండి అమ్మవారి దర్శనానికి అవకాశం కల్పించబడునని ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## నేడు అప్పన్న ఆలయం మూసివేత సాయంత్రం 4 తరువాత దర్శనాలు

సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం గ్రహణం సందర్భంగా బుధవారం రాత్రి ఆరాధన అనంతరం రాత్రి 9 గంటలకు ఆలయంమూసివేయగా గ్రహణం ఉదయం 11:20 నిమిషాల తో ముగియ నుండటంతో సంప్రోక్షణ అనంతరం ఆరాధనం బాలభోగం రాజభోగం పూర్తి చేసిన అనంతరం సాయంత్రం 4 తరువాత భక్తులకు దర్శనం లభించును అని ఆలయ అధికారులు తెలిపారు గ్రహణం సందర్భంగా ఆలయంలో జరుగు సుప్రభాత సేవ ఆరాధన నిత్యకళ్యాణం స్వర్ణ పుష్పార్చన మొదలగు సేవలు లభించవని అధికారులు తెలిపారు

## విజయవాడ బందర్ రోడ్డులో ఉద్రిక్తత

విజయవాడ: బందర్ రోడ్డులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. రాజధానిని తరలించొద్దంటూ అమరావతి పరిరక్షణ సమితి నాయకులు కాగడాల ర్యాలీకి యత్నించారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. కాగడాల ర్యాలీకి అనుమతి లేదని చెప్పడంతో పోలీసులు.. అమరావతి పరిరక్షణ సమితి నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అమరావతిలోనే రాజధానిని కొనసాగించేందుకు సహకరించాలని పోలీసులను అమరావతి పరిరక్షణ సమితి నాయకులు కోరారు. అంతకుముందు అమరావతి పరిరక్షణ సమితి నాయకులు.. విపక్ష నేతలతో భేటీ అయ్యారు. రాజధానిని తరలించవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. గురువారం విజయవాడ ధర్నా చౌక్‌లో నిరసనకు పిలుపునిచ్చారు. 27న రాష్ట్రవ్యాప్తంగా మానవహారాలు చేపట్టాలని నిర్ణయించారు.

### ప్రకృతిని పరిరక్షించుకుంటేనే

# భవిష్యత్తులో మానవ మనుగడ

- సుఖాలు, ఆడంబరాల కోసం వన సంపద, జంతు జాతికి నష్టం
- యువ ప్రేరణ .. విద్యార్థులకు డిజిటల్ వీడియో ప్రదర్శన
- విద్యార్థుల సమ్మేళనంలో ప్రొ. డా. దుగ్గిరాల రాజకిశోర్



చోడవరం: ప్రపంచ మానవాళి మనుగడ సాధించేందుకు ప్రతీ ఒక్కరూ ప్రకృతిని పరిరక్షించుకునే బాధ్యత చేపట్టాలని విశాఖపట్నం బుల్లయ్య మహిళా కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ దుగ్గిరాల రాజకిశోర్ అన్నారు. చోడవరం పట్టణంలోని ప్రేమ సమాజంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, చోడవరం ఆధ్వర్యంలో యువ ప్రేరణ- విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో పర్యావరణమా, పర్యా మరణమా అనే అంశంపై బుధవారం ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ సంపద నాశనం వలన పర్యావరణంకు కలిగే అనర్థాలు, సముద్ర గర్భాలలో పేరుకు పోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, ఉత్తర, దక్షిణ దృవాల మంచు కరగడం తద్వారా ప్రకృతిలో జరిగే అనర్థాలు, భూ తాపం పెరిగి ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడం, భూ, జల, వాయు, కాలుష్యాలకు కారకాలపై చర్చించి, వీటి నివారణకు మానవులు అవలంబించాల్సిన వాటిపై సవివరంగా విద్యార్థులకు డిజిటల్ వీడియో ప్రదర్శన ద్వారా వివరించారు. అంతకు ముందు ప్రేమ సమాజం రాజు, రిటైర్డు అధ్యాపకులు దేముడు మాష్టారు, ఆర్క్ ప్రసాద్ తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కలశాల అసిస్టెంట్ ప్రొఫిసర్ ఆడారి అర్జున అప్పారావు,ఉషోదయ విద్యా సంస్థల డీన్ శ్రీనాధు వెంకట వాసు, జుత్తా హైస్కూల్ తెలుగు పండిట్ గుడిమెట్ల సత్యనారాయణ, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్ధినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంధ సంస్థలను ఆదర్శ ప్రాయంగ తీసుకోవాలి ...

### మాజీ ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు ....



కంచరపాలెం : ప్రతి ఒక్కరు స్వచ్ఛంధ సంస్థలను ఆదర్శ ప్రాయంగ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉత్తర నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు పెర్కొన్నారు . ఈమేరకు బిజేపి 40 వ వార్డు అద్యక్షుడు కాళ్ళ ఆదిబాబు ఆధ్వర్యంలో జీవీఎంసీ 39 వ వార్డు మాధవధార వుడా కోలని వద్ద నున్న కేర్ అండ్ లవ్ ఫౌండేషన్ లో బుదవారం ఉదయం నిర్వహించిన మాజీ ప్రదాని అటల్ బీహార్ వాజ్పయి జన్మదిన వేడుకల్లో పాల్గున్న ఆయన ఫౌండేషన్ లో చిన్నారులకు పండ్లు , బిస్కెట్లు అందజేశారు . ఫౌండేషన్ లో ఆశ్రయం పొందుతున్న దివ్యంగులకు పెంక్షన్ అందేంచే విదంగా కృషి చేస్తానని అలాగే తనవంతు సహయ సహకారలు అందిస్తానని తెలియజేశారు . కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్ చంద్రుడు , బి.గోపాల్ , ఎస్ .వి. రామరావు , ఎస్ .వెంకన్న కేర్ అండ్ లవ్ ఫౌండేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గున్నారు .




*విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కార్యాలయంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు... క్రిస్మస్ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి కేక్ కట్ చేసి , క్రిస్టియన్ సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు జన్మించిన ఈరోజు ఎంతో పవిత్రమైన రోజు అని ఆయన తెలిపారు... ఈ కార్యక్రమంలో మళ్ళా అప్పలరాజు, కాళ్ళ శంకర్, సతీష్, సెల్వ రాజ్, బుగత సత్యనారాయణ, నాగరాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.*

# అఖండ హరినామ సంకీర్తన



సింహాచలం.: శ్రీకృష్ణ చైతన్య మహా ప్రభువారి పాదముద్రికలను పునః ప్రతిష్టించి 5 సంత్సరాలు పూర్తి అయినా సందర్భముగా డిసెంబర్ 25న సాయంత్రం 6 గంటలకు 100 రూపాయల దర్శనం ప్రవేశం దగ్గర శ్రీ కృష్ణ చైతన్య మహాప్రభు వారి పాద ముద్రికల దగ్గర అఖండ హరినామ సంకీర్తనమును , నగర సంకీర్తన నిర్వహించడం జరిగింది . వందలాదిమంది భక్తులు సంకీర్తనలో పాలుగుని భక్తి తన్మయముతో సంకీర్తనకు అనుగుణముగా దాన్సు లు చేచినారు. అనంతరము భక్తులకు త్రిదండి శ్రీ శ్రీ శ్రీ స్తోక కృష్ణ స్వామిమహారాజ్ భక్తులకు శ్రీకృష్ణచైతన్యమహాప్రభు జీవిత విశేషాలను మరియు కలియుగములో హరే కృష్ణ మూవ్మెంట్ వ్యాప్తి గావించడములో ప్రముఖ పాత్ర గురించి భక్తులకు మార్గదర్శనం కావించారు . శ్రీకృష్ణచైతన్యమహాప్రభు సాక్షాత్తు శ్రీకృష్ణభగవానుడే. హరినామ సంకీర్తన ప్రచారం ద్వారా దేవాది దేవ భగవానుడి యెడల శరణాగతి భావాన్ని జనబాహుళ్యంలో పెంపొందించే లక్ష్యంతో వారు భక్తులు రూపంలో అవతరించినారు. దేవాదిదేవుని యెడల ప్రేమభావాన్ని పెంపొందించడానికి పవిత్రమైన హరినామ సంకిర్తనమును వ్యాప్తిచేసే లక్ష్యంతో వారు దేశవ్యాప్తంగా పర్యటించినారు. క్రీ.శ. 1510 సంవత్సరంలో వారు సింహాచలం క్షేత్రానిసందర్శించి, అపారమైనభక్తి, ప్రేమలతో, శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామివారి వైభవాని కీర్తిస్తూ అద్భుతంగా గానం చేసినారు. ఈ దివ్యసంఘటన స్మృతి చిహ్నంగా, కృష్ణకృపామూర్తి శ్రీశ్రీశ్రీత్రిదండి శ్రీలభక్తిసిద్ధాంత సరస్వతిఠాకూర్ (గౌడీయ మట సంస్థాప కాచార్యులు) వారు శ్రీకృష్ణచైతన్య మహాప్రభువుల వారి దివ్యచరణ కమల పాద ముద్రలను 1930 డిసెంబెరు 27 న ప్రతిష్టించినారు. శ్రీకృష్ణచైతన్యమహాప్రభువులవారి గురుశిష్య పరంపరకుచెంది, విశ్వవ్యాప్తంగా హరినామసంకీర్తనమును వ్యాప్తిగావించిన కృష్ణకృపామూర్తి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీలభక్తివేదాంతస్వామి శ్రీలప్రభుపాదల (విశ్వవ్యాప్త హరే కృష్ణ మూమెంట్ వ్యవస్థాపకాచార్యులు ) వారిశిష్యులు హరే కృష్ణ మూమెంట్ విశాఖపట్నం వారు శ్రీకృష్ణచైతన్యమహాప్రభువారిపాదముద్రికలను డిసెంబెరు 2014 సంవత్సరం పునః ప్రతిష్టించినారు.

ఈ కార్యక్రమము డాక్టర్ నిష్కించిన భక్తదాస ప్రెసిడెంట్ హరే కృష్ణ మూవ్మెంట్ వారి ఆధ్వర్యములో నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమము విజయవంతము కావుటకు సహకరించిన శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి గారి టెంపుల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు వారి సిబ్బధికి హరే కృష్ణ మూవ్మెంట్ ద్వారా ధన్యవాదములు తెలియచేయుచున్నాము

## మోదీకి మోదీనే సాటి: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ: 'ప్రధాని మోదీ ఒకసారి చేస్తానని మాట ఇస్తే...అది సాధించి తీరుతారు' అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ప్రశంసలు కురిపించారు. చెప్పింది చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా అటల్ బిహారీ యోజన కార్యక్రమాన్ని బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ, కేంద్ర మంత్రివర్గంలో ఉన్న వారందరి కంటే తనకు ప్రధాని మోదీ ఎక్కువకాలంగా తెలుసునని అన్నారు. ఏదైనా చేస్తానని మోదీ చెబితే దాన్ని సాధించి తీరుతారని, అదే ఆయనలోని ప్రత్యేకత అని కొనియాడారు. దేశం ఏయే రంగాల్లో వెనుకబడిందో గుర్తించి ఆయా రంగాలను ప్రధాని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు.

రోహ్‌టంగ్ టన్నెల్ నిర్మాణానికి అటల్ బిహారీ వాజ్‌పేయి 18 ఏళ్ల క్రితమే గుర్తించి, అందుకు తగిన ఆదేశాలిచ్చారని, ఆ టన్నెల్ ఇప్పుడు దాదాపు పూర్తి కావచ్చిందని, ఆగస్టు నుంచి రాకపోకలు ప్రారంభమవుతాయని రాజ్‌నాథ్ చెప్పారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/సిఓఎన్/19-20/005**

1. ఎన్‌డి(వి) వద్ద ఒక సంవత్సరం కాలానికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లను ఇంజిన్ మరియు ఇఎల్ఇ డివిజన్ల దుకాణ అంతస్తుల అంతర్గత పరిరక్షణ కోసం సేవలను తీసుకోవడానికి ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 2,44,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 25 డిసెంబరు 19/1030 గం.లకు **ఎండిఎస్ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **04 జనవరి 20 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0218/1920** డిజిఎమ్ (ఆర్‌పి)

# విజయభాను

## సంపాదకీయం

## సైనిక దళాల్లో భారీ పునర్నిర్మాణం

సుదీర్ఘ కాలం చర్చించిన తర్వాత ఎట్టకేలకు కేంద్ర క్యాబినెట్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) పదవిని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. భారత సైనిక దళాల సంస్కరణలో ఇది తొలి అడుగుగా భావించవచ్చు. భవిష్యత్తులో సైనిక దళాల్లో భారీ పునర్నిర్మాణం సాగనున్నది. సీడీఎస్ రక్షణ మంత్రికి రక్షణరంగ సలహాదారుగా ఉంటాడు. ఈ సీడీఎస్ కార్యదర్శి స్థాయి అధికారాలు కలిగి ఉండటం విశేషం. ఇప్పటివరకు రక్షణ మంత్రికి పౌర అధికార బృందానికి చెందిన కార్యదర్శి ద్వారా ఫైళ్ళు వెళ్ళేవి. ఇప్పుడు సైనికరంగాన్ని నేరుగా రక్షణమంత్రికి అనుసంధానం చేయడం కీలకమైన మార్పు. క్షేత్రస్థాయి కార్యకలాపాలు ఆయా విభాగాధిపతుల పరిధిలోనే ఉంటాయి. అయి నా ఈ కేంద్రీయ వ్యవస్థ వల్ల త్రివిధ దళాల మధ్య మరింత సమన్వయం ఏర్పడుతుందనే అభిప్రాయం కూడా ఉన్నది. శ్రీలంకలో శాంతి పరిరక్షక దళాన్ని ఉపయోగించినప్పుడు త్రివిధ దళాల సమన్వయలోపం స్పష్టంగా కనిపించిందనే అభిప్రాయం వెలువడ్డది. ఆ తరువాత కార్గిల్ యుద్ధం జరిగినప్పుడు కూడా సైనిక, వైమానిక దళాలకు మధ్య విభేదాలు తలెత్తాయి. త్రివిధ దళాలలో ప్రతి విభాగం సొంత యుద్ధ ప్రణాళికలకు సిద్ధమవుతున్నది. ఆయుధాల ఆధునీకరణ విషయంలోనూ ఏకాభిప్రాయం, వాస్తవిక దృక్పథం లేదు. సీడీఎస్ అవసరమని కార్గిల్ యుద్ధ సమీక్ష కమి టీ అభిప్రాయపడ్డది. అయితే సీడీఎస్ ఏర్పాటుతోపాటు తదనంతర సంస్థాగత మార్పులలో తమ అస్తిత్వం దెబ్బతింటుందనే ఆందోళన త్రివిధ దళాలలో ఉండేది. సైనికాధికారులను ఒప్పించి సంస్కరణలు చేపట్టాలనే దృక్పథంతో ఈ నిర్ణయాన్ని తరచు వాయిదా వేయవలసి వచ్చింది.

అమెరికాతో సహా పెద్ద దేశాలన్నీ సీడీఎస్ ఏర్పాటు చేసుకున్నాయి. మన దేశంలోనూ స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్ళలోనే ఈ ప్రతిపాదన వచ్చింది. కానీ సీడీఎస్ ఏర్పాటైతే సైన్యానికి బలమైన కేంద్రం ఏర్పడతుందనీ అది మం చిది కాదనే అభిప్రాయం ఉండేది. మూడవ ప్రపంచ దేశాలలో సైనిక తిరుగుబాట్లు మన దేశ నాయకులను కలవరబరిచాయి. ఇప్పుడు మన ప్రజాస్వామ్యం పరిణతి చెందినందున సీడీఎస్ ఏర్పాటుకు ముందుకుపోవాలనే అభిప్రాయం కార్గిల్ యుద్ధం తర్వాత బలపడ్డది. సీడీఎస్ ఏర్పాటుతో ఇక మిగితా సంస్కరణలపై ప్రభుత్వం దృష్టి సారించడానికి దారి పడుతున్నది. సైన్యాన్ని పునర్నిర్మించడం ఇక అన్ని దశల్లో సాగవలసి ఉంటుంది. సాయుధ దళాలను సమన్వయంతో నడిపించే కేంద్రీయ వ్యవస్థ నిర్మాణం జరుగాలె. మరోవైపు క్షేత్రస్థాయిలో త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేయాలె. తక్కువ సైన్యంతో ఎక్కువ పోరాడటానికి ఇజ్రాయెల్‌ను ఉదాహరణగా చెబుతారు. చురుకైన కదలికలతో మేలైన పోరాట పటిమతో తక్కువ సైనికదళాలు ఉండాల నే భావన ఇటీవలికాలంలో బలపడ్డది. మన దేశంలో కూడా సైన్యాన్ని తగ్గించాలనే నిర్ణయం తీసుకున్నారు. సంఖ్యరీత్యా తగ్గిస్తూనే, సామర్థ్యాన్ని పెంచాలనే యోచన ఉన్నది. ఐదు నుంచి ఏడేండ్ల పాటు సైనిక బలగాల సంఖ్యను తగ్గిస్తూ పోవచ్చు. క్షేత్రస్థాయి సైనికుల కన్నా అనుబంధ సిబ్బందిని తగ్గించడానికి ప్రాధాన్యం ఉంటుంది. ఈ ఖర్చును సైనికదళాల ఆధునీకరణ కోసం మళ్లిస్తారు. సైన్యంలో సంస్కరణలు చేపట్టడమంటే కొన్ని సంస్థాగత మార్పులు చేయడానికి మాత్రమే పరిమితం కాదు. ప్రపంచవ్యాప్తంగా రక్షణరంగంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. తదనుగుణంగా మార్పులు చేసుకోలేకపోతే ఎంత సైన్యం ఉన్నా ఫలితం ఉండదు. యుద్ధం అనే భావనలోనే భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి.హైబ్రిడ్ వార్‌ఫేర్ అనేది ప్రాచుర్యంలోకి వచ్చింది. సంప్రదాయ యుద్ధరీతిలో కొత్త విధానాల ను మేళవించడం ఇందులో భాగం. యుద్ధవ్యూహంలో పోరాటం ఒక ప్రధానభాగం. ఒకవైపు శత్రువును రాజకీయంగా ఏకాకిని చేయడం నైతికంగా దెబ్బతీయడం జరుగుతుంది. సమాచారవ్యవస్థను ఆయుధంగా ఉపయోగించుకోవడం ఇటీవల ఎక్కువైంది. శత్రుదేశాల్లో అశాంతిని సృష్టించడం, సాయుధ ముఠాలను, ఉగ్రవాద శక్తులను ఉసిగొల్పడం ఒక రకమైన యుద్ధమే. ఈ మూకలు ఏదేశానికీ చెందినవిగా కనిపించవు. ఎప్పటికప్పుడు కొత్త ఆయుధాలను కనిపెట్టడం, వ్యూహాల ద్వారా పైచేయి సాధించడాన్ని రెండవ ప్రపంచ యుద్ధంలో గమనించవచ్చు. 2006లో హెజ్బొల్లా దళాలు ఇజ్రాయెల్‌తో పోరాడిన తీరును యుద్ధవేత్తలు ఆసక్తిగా గమనించారు. ఇటీవల సౌదీ అరేబియా చమురు శుద్ధి కేంద్రంపై డ్రోన్ దాడిని కూడా ప్రపంచదేశాలు ఆశ్చర్యంతో గమనించాయి. సౌదీ అరేబియా ప్రాధాన్యం దృష్ట్యా ఆ దేశ రక్షణకు అమెరికా సైన్యం ఉన్నది. రాడార్ల వంటి అత్యాధునిక వ్యవస్థలున్నాయి. అయినా సునాయసంగా డ్రోన్‌లు వచ్చి విధ్వంసం సృష్టించడం రాబోయే యుద్ధరీతులను సూచిస్తున్నది. ఇరాక్‌లో అమెరికా రోబో సైనికులను ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టింది. అయితే వెంటనే ఉపసంహరించుకున్నారు.

## వాజ్‌పేయికి మమత బెనర్జీ నివాళి



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ బుధవారం మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పించారు. వాజ్‌పేయి, మమత మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేదన్న విషయం తెలిసిందే. వాజ్‌పేయి పక్షపాత రాజకీయాలకు అతీతంగా ఎదిగిన నేత అని మమత ప్రశంసించారు. దేశ సంక్షేమం కోసం ఆయన కృషి చేశారన్నారు. వాజ్‌పేయి లేని లోటు పూడ్చలేనిదని చెప్పారు. వాజ్‌పేయి గారికి ఆయన జయంతి సందర్భంగా నివాళులు. దేశ శ్రేయస్సు కోసం పక్షపాత రాజకీయాలకు అతీతంగా ఎదిగిన పెద్ద మనిషి ఆయన అని మమత ట్వీట్ చేశారు. ఆయన లేకపోవడం మాకు ఎంతో లోటు అని కూడా పేర్కొన్నారు.


అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో మమత బెనర్జీ రైల్వే మంత్రి పదవిని నిర్వహించిన సంగతి తెలిసిందే.

## టిబెటన్లది సత్య రాజ్యం, చైనాది తుపాకీ రాజ్యం : దలై లామా

గయ : టిబెటన్ల ఆధ్యాత్మిక గురువు దలై లామా బుధవారం చైనాకు క్రిస్ట్‌మస్ సందేశం ఇచ్చారు. టిబెటన్లు సత్యం అనే అధికారాన్ని నిలుపుకున్నారని, చైనా తుపాకీ రాజ్యాన్ని నడుపుతోందని అన్నారు. నేడు చైనా అత్యధిక బౌద్ధ జనాభా ఉన్న దేశం అని దలై లామా చెప్పారు. అయితే వారు తమ మతం చాలా సైంటిఫిక్ అని నమ్ముతారని చెప్పారు. తమకు సత్యమనే అధికారం ఉందని, చైనా కమ్యూనిస్టులకు తుపాకుల అధికారం ఉందని చెప్పారు. దీర్ఘ కాలంలో తుపాకీ శక్తి కన్నా సత్యానికి ఉండే శక్తి ఎక్కువ బలమైనది అవుతుందని చెప్పారు.



## బుమ్రాకు ఫిట్‌నెస్ టెస్ట్ అవసరం లేదు : గంగూలీ



ముంబయి : భారత పేస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా నేరుగా లంక సిరీస్‌లోనే బరిలోకి దిగనున్నాడు. వెన్నునొప్పి కారణంగా బుమ్రా సెప్టెంబరు నుంచి జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. తాజాగా వచ్చే నెలలో శ్రీలంకతో జరగనున్న టీ20 సిరీస్, ఆస్ట్రేలియాలో జరగనున్న 3 వన్డేల సిరీస్‌కు బుమ్రా ఎంపికయ్యాడు. అయితే దీనికి ముందు ఫిట్‌నెస్ నిరూపించుకునేందుకు రంజీ ట్రోఫీలో గురువారం నుంచి గుజరాత్ తరపున్కేరళతో జరిగే మ్యాచ్‌లో బుమ్రా ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తన పునరాగమన ప్రక్రియపై ఆందోళన చెందిన బుమ్రా బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, కార్యదర్శి జైశాను కలిసినట్లు తెలుస్తోంది. దీనిపై స్పందించిన దాదా రంజీల్లో పాల్గొనకుండా ముందు వైట్‌బాల్‌పై దృష్టి సారించమని సలహా ఇచ్చినట్లు సమాచారం. దీంతో జస్‌ప్రీత్ బుమ్రా నేరుగా శ్రీలంక సిరీస్‌లోనే బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కాగా, బుమ్రాతో రంజీ మ్యాచ్‌లో రోజుకి 4-8 ఓవర్లు బౌలింగ్ చేయించాలని జాతీయ సెలక్షన్ కమిటీ చేసిన ప్రతిపాదనను గుజరాత్ జట్టు తిరస్కరిస్తూ అలాంటి రాయితీ బౌలింగ్‌ను తాము ప్రోత్సహించలేమని తేల్చి చెప్పినట్లు సమాచారం. బుమ్రా అంతర్జాతీయ క్రికెట్లో ఇప్పటివరకు 12 టెస్టుల్లో 62 వికెట్లు, 58 వన్డేల్లో 103 వికెట్లు, 42 టీ20ల్లో 51 వికెట్లు పడగొట్టాడు.

## సోనియాకు హేమంత్ సోరెన్ ఆహ్వానం

న్యూఢిల్లీ: ఈనెల 29న జార?ండ్‌లో కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి, జేఎంఎం కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీని ఆహ్వానించారు.

బుధవారం మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్న సోరెన్ అక్కడ్నించి సోనియాగాంధీ నివాసానికి వెళ్లారు. ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి హాజరుకావాలని కోరారు. సోరెన్ వెంట కాంగ్రెస్ నేతలు కేసీ వేణుగోపాల్, జార?ండ్‌లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆర్‌పీఎన్ సింగ్ ఉన్నారు. కాగా, రాహుల్ గాంధీ,

ప్రియాంక గాంధీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా సోరెన్ ఆహ్వానించనున్నారు. ఇటీవల జరిగిన జారాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమి 81 స్థానాలకు గాను 46 సీట్లు గెలుచుకుని, అధికార బీజేపీని చిత్తుచేసింది.

## శబరిమలకు పోటెత్తిన భక్తులు



తిరువనంతపురం: కేరళలోని శబరిమల ఆలయానికి అయ్యప్ప భక్తులు పోటెత్తారు. 26న సూర్యగ్రహణం, 27న మండల పూజ ముగుస్తుండటంతో శబరిమలకు భక్తుల రద్దీ పెరిగింది. పంబలో 55 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అయ్యప్ప దర్శనం కోసం 3 లక్షల మంది భక్తులు వేచి ఉన్నారు. అందరికీ దర్శనం సాధ్యం కాద టీడీబీ పేర్కొంది. 55 కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు సుమారు 13 నుంచి 14 గంటల సమయం పడుతుంది. సన్నిధానం వద్ద భక్తులు గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. ఈ సీజన్‌లో శబరిమల యాత్రకు వెళ్లిన 19 మంది అయ్యప్ప భక్తులు గుండెపోటుతో మరణించారు. అయ్యప్ప కొండెక్కుతూ గుండెపోటుతో భక్తులు మ ృతి చెందారు.

## కవి సమయం

### 'అబ్బా! లేవండి'

ఆ :- తిత్తెదో!... పప్పెదో!
తెలియని నువ్వు - ఎలా ఎలుకుంటాను నిన్ను
ఎం చూసి వరిస్తాను నిన్ను - చెప్పు బావా!
తప్పైతే చంప మీద కొట్టు బావా!
ఎవరో ! ఎత్తుకుపోతారులే నన్ను-
అ : ఎలా మరి - ఎలా మరి
అలా అనకు మరి - మరి
ఎవడే ఎత్తుకుపోయేది; నేనుండగ నిన్ను
అంత వరకు ఆగాలే
ఎగాలి లేకుండా!
చూడాలి ఒక చూపు - నీ చూపు నా పైనే!
ఊపాలి - ఒక ఊపు - నా ఉయ్యాలివి నువ్వే!
ఆ : ఫల్లమెదో... మెట్టెదో!
పుట్టెదో - గట్టెదో!
కొండేదో! - కూనేదో!
వ్యవసాయ క్షేత్రంలో
మట్టిని బురద చేసి
నాట్లు నాటడమెలనో తెలియని నిన్ను.... ॥తిత్తెదో॥
అ :- ఎలా మరి - ఎలా మరి
--------------------
ఆ : ఉద్యోగం లేదు - సద్యోగం లేదు
వ్యాపారం రాదు - వ్యవహారం లేదు
దొంగతనం రాదు - దొరతనం లేదు... ॥తిత్తెదో॥
ఆ : మూహూర్తమున్నదని - తుమ్ములాగవు
దొరగారొస్తారని - ట్రైన్ ఆగదు
బాహు బందింట్లో - బందించుట తప్పు బావా!
అంతవరకు ఆగాలి - ఎగాలి లేకుండా!
అబ్బా!... లే బావా!... ॥తిత్తెదో॥


...కవితా రచన
యల్:సిద్ధు

## పంచాంగం

| అమావాస్య ఉ.10.28; మూల సా.5.12; ప.వ.3.36ల 5.12; తె.వ.3.01ల 4.39. | గురువారం 26-12-2019 |
|---|---|

a **మేషం** : ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. C **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అను కూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరు ద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టు కుంటారు. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశిం చినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సంద ర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. j **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి.

## సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు



సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపోయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.

**నాలుగు దిక్కుల దేవుళ్ళు**: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

### సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చించాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

WANTED
HIGHER SOCIAL, ENGLISH, MATHS, PET TEACHERS, **P.A.** TO SCHOOL CHAIRMAN WITH PG & HIGH COMPUTER KNOWLEDGE (MALE OR FEMALE), SUPERVISOR FOR
**DAFFODILS SCHOOL,**
**MADHAVADHARA,**
**VUDA COLONY.**
Mail: daffodilprincipal@gmail.com
Daffodils
School for a bright future
CELL: 8096262345

2020 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

## వంద రోజుల పని కల్పనే లక్ష్యం

### ఏపిడి మల్లికార్జునరావు

కోటవురట్ల : జిల్లాలో లక్ష కుటుంబాలకు 100 రోజుల పని కల్పించేందుకు లక్ష్యంగా చేసుకున్నట్టు ఏపిడి మల్లికార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా 2019-2020 సంవత్సరానికి గాను జిల్లాలో రూ.473 కోట్లు వినియోగించి పనుల చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఇప్పటి వరకు 24వేల కుటుంబాలకు వంద రోజుల పని పూర్తయిందన్నారు. మార్చి నెలాఖరుకు లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. 224లక్షల పని దినాలు కల్పించాల్సి ఉండగా ఇప్పటికే 155 లక్షల పని దినాలు పూర్తయినట్లు తెలిపారు. పథకంలో కూలీలకు చెల్లింపుల ద్వారా రూ.311 కోట్లు, మెటీరియల్ రూపంలో రూ.86 కోట్లు, సిబ్బంది వేతనాలకు రూ.11 కోట్లు ఇప్పటి వరకు వినియోగించామని తెలిపారు. సామాజిక తనిఖీ పారదర్శకంగా జరుగుతుందని, అవినీతికి పాల్పడిన వారి నుంచి రికవరీ చేస్తున్నట్లు తెలిపారు.

## జోగుంపేటలో పూడిక తీత పనులు

గొలుగొండ : జోగుంపేట ప్రధాన కేంద్రంలో పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు. కాలువలు అన్ని పూడికపోవడం వలన మురుగునీరు బయటకు పోయే విధంగా పంచాయతీ కార్యదర్శి రఘురాం చర్యలు చేపట్టారు.



తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్‌లు గౌరవ మంత్రివర్యులు ధర్మాన కృష్ణదాస్‌ని నరసన్నపేటలో బుధవారం కలిశారు. 40 ఏళ్ల పైబడి, 10వ తరగతి ఫెయిలైన వారి వివరాలు సేకరించమని ఇటీవల ప్రభుత్వం నుంచి వచ్చిన సర్క్యులర్ తమలో భయాందోళన కలిగిస్తోందన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంపీ రామ్మోహన్‌నాయుడు కృషి అభినందనీయం



విశాఖపట్నం : తండ్రి కింజరాపు ఎర్రంనాయుడు బాటలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంపీ రామ్మో హన్‌నాయుడు కృషి చేస్తున్న పని తీరు అభినంద నీయమని వెలమ సంఘం విశాఖ అధ్యక్షుడు చుక్క చినబాబు అన్నారు. జగదాంబ జంక్షన్ వద్ద హోటల్లో యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతున్న దమ్మున్న ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. యువసేన నాయకుడు బండారు అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కింజరాపు సూర్యనారాయణ, గంటా అప్పలనాయుడు, బండారు రామకృష్ణ, టి.వాసు, మెండా రమణ, వేతింటి లక్ష్మణరావు, వెంకట మణికుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేచురల్ కేర్ పరికరాలతో పర్యావరణానికి మేలు



విశాఖపట్నం : ప్లాస్టిక్ రహిత పరికరాలను వినియోగిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్య నారాయణ అన్నారు. పర్యావరణ పరిరక్షణకు కాపాడేందుకు నేచురల్ కేర్ పరికరాలు ఎంతో ఉపయోగకరంగా వుంటాయని ఆయన వెల్లడించారు. ప్లాస్టిక్ నిర్మూలన, ప్లాస్టిక్‌రహిత పరిక రాలు వినియోగంపై విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ మానవ మను గడకు ప్లాస్టిక్ భూతంగా మారిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో సర్వ జీవరాశికి సమస్యలు అధికం అయ్యాయని అన్నారు. ప్రతి ఒక్కరూ వీలైనంత వరకూ ప్లాస్టిక్‌రహిత పరికరాలను వాడా లన్నారు. చెట్లు, ముడి పదార్థాల నుండి లభించే పరకాలను ఉపయోగిస్తూ పర్యా వరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నేచురల్‌కేర్ సభ్యులు ఎంపీ ఎం.వి.వి.సత్య నారాయణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయారెడ్డి, చక్రపాణి, గౌతమ్, జి.రఘురాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

నర్సీపట్నం : భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 95వ జన్మదిన వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో నర్సీపట్నంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాల్ ఘాట్ సెంటర్ వద్ద గల ఎస్సీ బాలికల హాస్టల్‌లో బిజెపి పట్టణ అధ్యక్షులు యడ్ల గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సీపట్నం అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాళ్ల సుబ్బారావు విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ భరత మాత వాజ్ పేయి సాధారణ నిరుపేద కుటుం బంలో పుట్టి భారత రాజకీయాలలో అగ్రగణ్యులుగా నిలిచా రన్నారు. ఆయన పరిపాలనలో అతి సామాన్య కుటుంబాల వరకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. దేశరక్షణ కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అనేకసార్లు అవార్డు తీసు కోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఐ.సంతోష్, సిహెచ్.చిన్ని, కృష్ణ, ఎస్సీ మోర్చ నాయకులు నేతల బుచ్చిరాజు, మంతన రాజా, జిల్లా యువ మోర్చ నాయకులు బోళెం శివ తదితరులు పాల్గొన్నారు.



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



విశాఖపట్నం : స్థానిక సెయింట్ జాన్స్ లూథరన్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గత రాత్రి 'క్రిస్మస్ ఈవ్'తో ప్రారంభమైన వేడుకలు ఈరోజు క్రిస్మస్ ఆరాధనతో క్రీస్తు జన్మదిన పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా క్రిస్మస్ సందేశాన్ని జి. ధనుంజయశాస్త్రి భక్తులకు అందించారు.. దేవుని అనాది సంకల్పం, ప్రణాళిక తన యొక్క కుమారుని ఈ లోకంలో అవతరింపజేసి మానవులను సన్మార్గంలో నడిపించ డానికి క్రీస్తు ఈ లోకానికి వచ్చారని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచంలో ఒక గొప్ప మార్పు కలిగించిందని, మనుషులను ప్రేమమూర్తులుగా మానవత్వం మూర్తి భవించిన మనుషులుగా మార్చేందుకే ఆయన ఈ లోకానికి నరావతారిగా అవతరించారని అన్నారు.

ఈ కార్యక్రమమంలో చర్చ్ పాస్టర్ రెవరెండ్. జాకబ్, సంఘ పెద్దలు మరియుఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : మండలంలో చీడిగుమ్మల పంచాయతీ ఎర్రవరం గ్రామానికి చెందిన ఒమ్మీ పార్థుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కును బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అందజేశారు. పార్థుకి వినికిడి, మూగకు సంబం ధించిన ఆపరేషన్ కోసం ఐదు లక్షల 20 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చాయి. ఈ మొత్తాన్ని ఎమ్మెల్యే, వైసిపి మండల సీనియర్ నాయకులు సుర్ల గిరిబాబు సమక్షంలో అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రవరం నాయకులు సర్వసిద్ధి శ్రీరామ్, పట్నాల రాజబాబు, పట్నాల అప్పలసత్తి, పట్నాల చినబాబు, శిశెట్టి శివ, సియాద్రి చిరంజీవి, మొల్లేటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యన్న స్వగృహంలో చెల్లయ్యమ్మ వర్ధంతి

నర్సీపట్నం : రుత్తల లత్సా పాత్రుడు కుమార్తె మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తల్లి చింత కాయల చెల్లయ్యమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం అయ్యన్న స్వగృహంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఆమె సోదరి లక్ష్మి, సరోజిని, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింత కాయల విజయ్, మాజీ కౌన్సి లర్లు ఉన్నారు. అనంతరం చెల్ల య్యమ్మ సర్పంచ్‌గా నర్సీ పట్నంకు ఎన్నో సేవలు అందిం చారని వారంతా కొనియాడారు.



చెల్లయ్యమ్మకు నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

# కార్మికులకు, కర్షకులకు అండగా సీపీఐ పార్టీ



సిపిఐ పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం

గొలుగొండ : కార్మికులకు, కర్షకులకు అండగా సిపిఐ పార్టీ ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. బుధవారం గొలుగొండ మండలం కొత్తఎల్లవరం గ్రామంలో సిపిఐ శాఖా సమావేశం కామ్రేడ్ శెట్టి పైడియ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలేపల్లి వెంకటరమణ ముందుగా పార్టీ 94వ వార్షికోత్సవ సందర్భంగా పతాకావిస్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం పోరాటాలు ద్వారా తీసుకువచ్చిన చట్టాలను సవరణ చేస్తూ కార్మికులను, కర్షకులను విస్మరిస్తుందన్నారు. కులాలు, మతాలు మధ్య ఘర్షణలకు దారి తీస్తుందన్నారు. ఇలాంటి ప్రభుత్వాలను ఎదుర్కొవడం కోసం దేశవ్యాప్తంగా సిపిఐ అనుబంధ కార్మిక, కర్షక సంఘాలు జనవరి 8న బంద్ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, రాజుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, జె.సత్తిబాబు, కె.గోవింద, పైల మాణిక్యం, సీనియర్ నాయకులు లోకారపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి వ్రతములు



విశాఖపట్నం : వైకుంఠ ఏకాదశి సందర్భంగా విశాఖపట్టణం వన్ టౌన్ ప్రాంతంలోని ఆర్యవైశ్య యువజన సంఘం అధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల వాసవి భవన్ లో జనవరి 6వ తేదిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహిస్తున్నట్లు యువజన సంఘం అధ్యక్షులు గ్రంధి రామకృష్ణారావు మరియు కార్యదర్శి కంచర్ల జగదీశ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో ఏ ప్రాంతంలో నివసిస్తున్న ఆర్యవైశు ్యలందరూ పాల్గొని సత్య నారాయణ స్వామి వారి వ్రతం చేసుకొనవచ్చునని మరియు సత్యనారాయణ స్వామి వ్రతమునకు కావలసిన వస్తువులు - పువ్వులు, పండ్లు, కొబ్బరికాయలు, స్వామివారి ప్రసాదం మొదలైన సమస్త సామగ్రి యావత్తూ ఆర్యవైశ్య యువజన సంఘం వారు సమకూరుస్తారని మరియు వ్రతం అనంతరం భక్తులందరికి మహా అన్నప్రసాదం (భోజనం) కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని కార్యక్రమ చైర్మెన్ దుర్గా నూకేశ్వరరావు తెలిపారు.

కార్యక్రమ చైర్మెన్ శ్రీ దుర్గా నూకేశ్వరరావు తెలిపారు.ఈ సామూహిక వ్రతాల్లో పాల్గొన దలచిన ఆర్యవైశ్యులు సంఘ కార్యాలయంలో స్వయంగా గాని లేదా చరవాణి 9246800766 లో గాని 0891-2569410 నందు సంప్రదించి వారి గోత్ర నామములు నమోదు చేసు కోవా లన్నారు.

# పౌరచట్టంపై అవగాహన కల్పించాలి

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎస్.మాధవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మాధవ్

నాతవరం : పౌర చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎస్.మాధవ్ తెలిపారు. నాతవరం మండలం మర్రిపాలెం గ్రామంలో బుధవారం మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి 95వ జయంతిని నిర్వహిం చారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ వాజ్ పేయి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అనంతరం పేదలకు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పౌర చట్టంపై ప్రజలకు ఎన్నో అపోహలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రానున్న సంస్థాగత ఎన్నికలపై అన్ని గ్రామాల్లో బిజెపి పోటీ చేయాలని, దీనికి కార్యకర్తలంతా సిద్దంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనపైన పేదవారి పింఛన్లు అడ్డదిడ్డంగా వాలంటీర్ల ద్వారా తీస్తున్నారని వృద్దులు ఆందోళన చెందుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల పార్టీ అధ్యక్షులు లాలం వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదే శ్రీనివాస రావు, జిల్లా ఒబిసి మోర్చ అధ్యక్షులు బంగారు ఎర్రినాయుడు, మాకవరపాలెం మండల అధ్యక్షులు జి.రఘుచక్రవర్తి, ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.విక్రమ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గొంప సత్యనారాయణ, సబ్బి కుమారస్వామి, గవిరెడ్డి త్రినాధ్, బొడ్డు రజని పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహంలో కనులపండువగా క్రిస్మస్ సంబరాలు



విశాఖపట్నం : శ్రీశ్రీ సాయి సరిగమప దైవాలయం కార్యక్రమాలలో భాగంగా స్థానిక సాంఘిక సంక్షేమ అర్బన్ బాలుర వసతి గ ృహం ఆరిలోవలో క్రిస్మస్ సంబరాలు కన్నుల పండుగగా సాగాయి విద్యార్ధులకు మతసామరస్యం భిన్నత్వంతో ఏకత్వం...మహిళల మీద జరుగుతున్న అఘాయిత్యాలు..నివారణ మార్గాలు..టెర్రరిజం...స్రీ శక్తి. ..భారతీయ దైవాలాయాల విశిష్టత...సంస్కృతీ సాంప్రదాయాల గొప్పతనాన్ని సవివరంగా వివరించటం జరిగింది.

విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు మనసారా తెలుపుతూ...సెంటో క్లాస్ చేతుల మీదుగా...సుమారు 100 మంది విధ్యార్థులకు నోటుబుక్స్, పాడ్స్, డిక్షనరీలు, లేస్ పాకెట్లు, బిస్కట్లు, చాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలొ శ్రీ శ్రీ సాయి సరిగమప దత్తత కూతురులు నాగలక్ష్మి, టింకీ భవాణీ, స్వర్ణ, హాస్థల్ సిబ్బంది, కోటి విద్యార్ధులు పాలొన్నారు.

కార్యక్రమంనకు సహాయ సహకారాలను అందించిన హాస్టల్ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతూ...క్రిస్మస్ శుభాకాంక్షలతో ...మీ హర్ష

# ఆకట్టుకున్న సరాగమాలిక




విశాఖపట్నం : ఆకట్టుకున్న సరాగమాలిక సూర్యకుమారి గానం డాబాగార్డెన్స్ ప్రేమసమాజం ఆడిటోరియంలో సాంస్కృతిక సినీ సంగీత సంస్థ మెలోడి క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో నాదం నీ దీవెనే' అనే పేరున సినీ సంగీత విభావరి నిర్వహించినాము. నగరానికి చెందిన సీనియర్ గాయనీమని సరాగ మాలిక సూర్యకుమారి పాల్గొని వివిధ తెలుగు చలనచిత్రాలను సినీ గీతాలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని సాంస్కృతిరంగ ప్రముఖులు కొణతాల రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సాంస్కృతిక రాజధానిగా విశాఖ విరాజిల్లుతుందని చెప్పారు. విశాఖపట్నంలో కళాకారులకు కొదవ లేదని కళాకారులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలతోనే సాంసృతిక వైభవం ఉట్టిపడుతుందన్నారు. సంస్థ అధ్యక్షులు సిహెచ్.వి.సత్యన్నారాయణ మాట్లాడుతూ మెలోడి క్రియేటర్స్ సంస్థ తరపున ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడమే కాక ప్రతిభ కలిగిన కళాకారులను ప్రొత్సహించడం జరుగుతుందన్నారు. సంస్థ కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో మెలోడి క్రియేటర్స్ సంస్థకు సంగీతపరంగా ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. విశాఖవాసుల ఆదరాభిమానాలు చోటు చేసుకున్నాయి. ఏకైక కళాసంస్థగా పేర్కొన్నారు. గౌరవ అతిథులుగా సన్ మూర్తి, ఎస్. ఎస్.ఎ.రాజు, తిలక్ పట్నాయక్, దా! నవీన్, చెన్నా తిరుమలరావు తదితరులు పాల్గొని ప్రసంగించి మెలోడి క్రియేటర్స్ సంస్థ చేపడుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను ప్రశంసించారు. సరాగ మాలిక సూర్యకుమారితోపాటు ఎం.ఎస్ మాధవ్, ఎం.మాధవరావు, వి.ప్రభాకర్, ఎండి ఖాన్, పి.పండరీకుమార్ తదితరులు గాత్ర సహకారం అందించారు.

నగరానికి చెందిన సీనియర్ ప్యాడ్స్ ప్లేయర్ స్టీల్‌ప్లాంట్ శ్రీనివాస్ వాద్య సేవలను శ్లాఘించి ఘనంగా సత్కరించి ఆత్మీయ సత్కారం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మెలోడి క్రియేటర్స్ సంస్థ అధ్యక్షులు సిహెచ్.వి.సత్యన్నారాయణ, సంస్థ కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కన్వీనర్ కె.వీరాస్వామి, నగరానికి చెందిన పలు సాంసృతిక సంస్థల అధినేతలు, కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. -

# వైసిపి ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు



భీమునిపట్నం: క్రిస్టమస్ సందర్భంగా భీమిలి బ్యాంకోలనిలో గల సెయింట్ పీటర్స్ చర్చి లో భీమిలి వైయస్సార్ సి పి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే పరిపాలన రాజధాని భీమిలి కి రావాలని, తద్వారా భీమిలి అభివృద్ధి చెందాలని ప్రార్థన చేసి ,అనంతరం కేక్ కట్ చేసారు. అనంతరం క్రిస్టియన్ సోదర, సోదరిమనులందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎ. నర్సింగ్ రావు, బి సి సెల్ అధ్యక్షుడు వి. కొండబాబు, ప్రచార కమిటీ అధ్యక్షుడు పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, అల్లిపిల్లి కోదండరావు,యువజన విభాగ నాయకులు వంశీ రెడ్డి, ,గౌరి నాయుడు, ఆర్. ప్రభాకర్ నాయుడు, కనక రాజు ,డోప్ప శ్రీను ,అల్లిపిల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో వాజపేయి 95వ జయంతి వేడుకలు

భీమునిపట్నం: మాజీ భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 95వ జయంతి వేడుకలు భీమిలి ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షుడు టి.డి.పి. భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు మరియు విజయరామ గజపతి రాజు సైన్స్ కాలేజ్ ప్రొఫసర్ జె.ఎల్.ఎన్. రాజు లు పాల్గొన్నారు. అటల్ బిహారీ వాజపేయి చిత్ర పటానికి గంటా నూకరాజు, పూలమాలలు వేసి నివాళులర్పించారు . గంటా నూకరాజు మాట్లాడుతూ ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ద్వారా . కొన్ని లక్షలమందికి మన జాతీయ భాష అయినటువంటి హిందీని బోధించడం జరిగిందని, హిందీ నేర్చుకోవడం ద్వారా దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిపిస్తాయని . చెన్నై కేంద్రంగా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ని ఏర్పాటు చేసేటప్పుడు డా. అటల్ బిహారి వాజపేయి అధ్యక్షుడు గా ఉండి ముందుకు నడిపించారని, తరువాత కొంత కాలానికి వాజపేయి దేశ ప్రధానిగా వెళ్లడం జరిగిందని, వాజపేయి ఆదర్శ్ హిందీ ప్రేమిమండలికి అధ్యక్షుడు గా పనిచేసినా, దేశ ప్రధానిగా పనిచేసినా తనకంటూ ఒక ముద్ర వేసుకొనేవారని అన్నారు. దేశ ప్రధానిగా ఉన్న రోజుల్లో కీలకమైన సమస్యలను సులువుగా పరిష్కరించడమే కాకుండా రాజకీయాల్లో కొత్త భాష్యం చెప్పారని ఈ సందర్భంగా హిందీ, తెలుగు మాధ్యమాల్లో ఆయన జీవిత చరిత్ర పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

# వైయస్సార్ బీమా నగదు పంపిణీ



గొలుగొండ : గుండుపాల గ్రామంలో మంగళవారం మృతి చెందిన ఇద్దరు కుటుంబాలకు వైయస్సార్ బీమా పథకంలో భాగంగా దహన ఖర్చులకు రూ.5వేలను స్థానిక వైసిపి నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. మిగిలిన నగదును నామినీల అకౌంట్లలో జమా అవుతుందని తెలిపారు.

# దౌర్జన్యం చేసి గాయపర్చిన ఇద్దరు వ్యక్తులపై కేసు

**నర్సీపట్నం సిఐ స్వామినాయుడు**



నర్సీపట్నం : తమపై దౌర్జన్యం చేసి గాయపర్చి, వివస్త్ర చేశారంటూ కోటవురట్ల మండలం యండపల్లి గ్రామానికి చెందిన గడమాల రాజేశ్వరి, భర్త నానిబాబుల ఫిర్యాదు మేరకు బొగడ రామకృష్ణ, ఎలిశెట్టి నాగేశ్వరరావులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు నర్సీపట్నం టౌన్ సిఐ స్వామినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గడమాల రాజేశ్వరి, భర్త మూర్తి నానిబాబు, అతని బావ అయిన మూర్తి అప్పలరాజుతో కలిసి బుధవారం మధ్యాహ్నం పెదబొడ్డేపల్లి జంక్షన్ నుండి గవర్నమెంట్ ఆసుపత్రికి వెళుతుండగా కృష్ణాబజారు సమీపంలోకి వచ్చేసరికి ఆటోను ఓవర్‌టెక్ చేసి ఆటోను ఆపి బైక్‌కు సైడ్ ఇవ్వరా అంటూ దుర్భాషలాడి నానిబాబును తీవ్రంగా కొట్టడంతో పాటు రాజేశ్వరిని వివస్త్రను చేయడంతో ఆ ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

# మనుధర్మ శాస్త్రానికి వ్యతిరేకంగా నిరసన



నర్సీపట్నం : మనుధర్మ శాస్త్రంను తిరిగి ప్రతిష్టింపజేయడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, దీనిని నిరసనగా దళిత సంఘాల నాయకులు బుధవారం నర్సీపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద మనుధర్మ ప్రతులను రోడ్లపై తగులబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుధర్మ శాస్త్రాన్ని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 1927 డిసెంబరు 25వ తేదీన ఈ సమాజాన్ని కుల సమాజంగా, మత సమాజంగా వర్గీకరించినటువంటి మనుధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రంలో తగులబెట్టడం జరిగిందన్నారు. ఆనాడు తగులబెట్టిన మనుధర్మ శాస్త్రం నేటికి అమలు చేస్తున్నారన్నారు. దీంతో దళితులు, ముస్లింపై దాడులు పెరిగాయన్నారు. కావున మను ధర్మశాస్త్రాన్ని దేశం నుంచి తరిమికొట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు డిసిహెచ్.రాజుబాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, దళిత కులాల సంక్షేమ సేవా సంఘం జిల్లా నాయకులు చిట్ల చలపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరుగొల్లు రాజుబాబు, డికెఎస్ నాయకులు మర్రా నాగరాజు, డిహెచ్‌పిఎస్ నాయకులు నక్కపల్లి నూకరాజు, మర్రా చిన్ని, రెల్లి సంఘం నాయకులు లోవరాజు, ఎయిమ్స్ నాయకులు ఈశ్వరరావు, భక్తిన జగదీష్, మాజీ కౌన్సిలర్ బోడపాటి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆవు ఇన్స్యూరెన్స్ చెక్కు అందజేత



గొలుగొండ : కొత్తయల్లవరం పంచాయతీ రాజుపేట గ్రామంలో లోకవరపు అప్పలనాయుడు యొక్క ఆవు అకస్మాత్తుగా మృతి చెందింది.

దీంతో విశాఖ డెయిరీకి ఇన్స్యూరెన్స్ కట్టడం వల్ల రూ.25వేలను చెక్ రూపంలో విశాఖ డెయిరీ ప్రెసిడెంట్ గొరిపాటి చినబాబులు, సెక్రటరీ చేతుల మీదుగా బుధవారం అందజేశారు.

# సూర్య గ్రహణం రోజున గర్భిణిలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

గ్రహణ సమయంలో జాగ్రత్తలు. వాతావరణంలో అనేక మార్పులు జరుగుతాయి. అందుకని గర్భిణీ స్త్రీలపై ఆ కిరణాలు పడకుండా ఉంటే మంచిదని శాస్త్రాలలో చెప్పడం జరిగింది. గర్భవతులు తన శిశువు "పిండం" కడుపులో ఎదుగుతున్న సమయం వారి శరీరానికి ఎలాంటి నెగటివ్ పవర్ ని తట్టుకునే శక్తి ఉండదు.

గ్రహణ సమయంలో రోగ నిరోధక శక్తి గర్భములో ఉన్న బిడ్డ కోల్పోతారు అందుకే ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తుంది అని వారిని పెద్దలు బయటకు వెళ్ళనివ్వరు. గ్రహణ సమయంలో వీలైనంత వరకు బయటకు వెళ్ళకపోవడమే మంచిది. గ్రహణం సమయంలో చేసే దైవ స్మరణ, జపం అనేక రెట్ల శుభ ఫలితాలను ఇస్తాయి.

గ్రహణం పట్టిన నక్షత్రాలలో ముహూర్తాలు:- గ్రహణం పడిన నక్షత్రంలో ఆరు నెలలు శాస్త్ర రిత్య ముహూర్తాలు నిషేధిస్తారు. ప్రస్తుత సూర్యగ్రహణం మూల నక్షత్రం, ధనుస్సురాశిలో ఏర్పడుతుంది.

పిత ృ తర్పణాలు :- ఎవరి ఇంట్లో అయిన అదే రోజు ఆబ్ధిక తిధులు వస్తే తప్పక ఆ రోజు మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత చేయ వచ్చును. ఈ రోజు చేస్తే పిత్రుదోషాలు కుడా నివారణ జరుగుతాయి.

గ్రహణ శూల ప్రయాణాలు :- గ్రహణం పట్టిన మరుసటిరోజు ముఖ్యమైనవి, దూర ప్రయాణాలు చేయకూడదు.

గ్రహణ దానాలు:- గ్రహణం తర్వాత మరుసటి రోజు కేవలం గ్రహణ దోషం ఉన్నవారే కాకుండా పన్నెండు రాశుల వారు గ్రహణ దోష నివారణ కొరకు గోధుమలు, ఉలవలు కిలోంపావు చొప్పున తీసుకుని వాటిని నీళ్ళలో నానబెట్టి మరుసటిరోజు నీళ్ళను వడగట్టిన తరవాత వాటికి చిక్కగా బెల్లాన్ని పట్టించి ఆవునకు అరటి ఆకులో కాని ,మోదుగ, తామర ఆకులతో కుట్టిన విస్తరిఆకులో మాత్రమే దాన పెట్టాలి. గోమాత మీరు పెట్టిన గ్రాసం తింటున్నప్పుడు మూడు ప్రదక్షిణలు చేయాలి, ఈ విధంగా భక్తీ శ్రద్దలతో ఎవరైతే చేస్తారో వారికి దైవానుగ్రహం కలుగుతుంది.

# సుజనా చౌదరి ఆరోపణలపై కట్టుబడి ఉన్నాను

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

విశాఖపట్నం: సుజనా చౌదరి (వైఎస్ చౌదరి) మీద నేను చేసిన ఆరోపణలకు పూర్తిగా కట్టుబడి వున్నాను. వైఎస్ చౌదరి గత రెండు మూడు దశాబ్దాలుగా నకిలీ కంపెనీలను సృష్టించి ఎలా మోసం చేశారో... భారత బ్యాంకింగ్ వ్యవస్థను రూ. 8 వేల కోట్ల మేరకు ఎలా ముంచేశారో, సింగపూర్ లో చేసిన మోసాలు ఏమిటో... మారిషస్ లో చేసిన కుంభకోణం ఏమిటో... దుబాయ్, అమెరికాల్లో ఆయన ఆర్థికంగా చేసిన తప్పుడు పనులు ఏమిటో... సేల్స్ ట్యాక్స్, కస్టమ్స్, కేంద్ర ఎక్సైజ్, ఐటీ శాఖలను ఎలా నిలువునా ముంచాడో వివరంగా నేను రాష్ట్రపతికి లేఖ రాస్తే, ఆ ఆరోపణలు తప్పని సుజనాచౌదరి భావిస్తే... ఎలాంటి విచారణకు అయినా తాను సిద్దం అని ప్రకటించి ఉండేవారు.

కానీ అటువంటి ప్రకటనలు చేయకుండా తన మీద ఏ విధమైన ఫిర్యాదులు... ఏ సంస్థకానీ, ఏ వ్యక్తికానీ చేయలేదు అంటూ మరో పచ్చి అబద్ధం చెప్పారు. సుజనాచౌదరి మీద ఇప్పటి ఆయన మిత్రుడు, ఒకప్పుడు ఆయనను కిందకు లాగాలని అనుకున్న ఆంధ్రజ్యోతి రాధాకృష్ణే మూడు రోజుల పాటు ఆంధ్రజ్యోతి మొదటి పేజీలో సుజనా వారి మాయా సామ్రాజ్యం అంటూ పతాక శీర్షికల్లో వార్తా కథనాలు ప్రచరించారు. సుజనాచౌదరి వంటి ఆర్థిక నేరస్తుల మీద భారతదేశంలోని ఈడీ, సీబీఐ పనిచేయకపోతే అసలు ఆ సంస్థల మనుగడకే అది ముప్పు. మరొక అంశాన్ని కూడా ఇక్కడ చెప్పాలి. తన జీవితం తెరిచిన పుస్తకం అని సుజనా చౌదరి అంటున్నాడు. అది ఎవరు తెరిచిన పుస్తకం అన్నదే ముఖ్యం. అది చంద్రబాబు తెరిచిన పుస్తకం. చంద్రబాబు కోసం తెరిచిన పుస్తకం. మరో ముఖ్యమైన విషయం కూడా చెబుతున్నాను. కేంద్రప్రభుత్వం ఈ అంశం మీద దర్యాప్తు చేయాల్సిందిగా హోంమంత్రిత్వ శాఖను ఆదేశిస్తే... వైఎస్ చౌదరి ఏమంటున్నారంటే... అది కేవలం ఎకనాలెడ్జ్ మెంట్ అని, తన ప్రతిష్టను నేను దిగజారుస్తున్నాను అని అంటున్నారు. అది కేవలం ఎకనాలెడ్జ్ మెంట్ అయితే సుజనాచౌదరి ఎందుకు ఇంతగా భయపడుతున్నాడు. చివరిగా ఒక్కమాట చెబుతున్నాను. కేవలం ఒక్క మనిషి ... డిపాజిటర్ల ప్రభుత్వ బ్యాంకుల్లో దాచుకున్న సొమ్ములను వేల కోట్ల మేరకు మింగేసినా... అలాంటి వ్యక్తిని వదిలేస్తే... ఇక భారతదేశంలో న్యాయం, చట్టం అనే పదాలకు విలువ వుండదు. సుజనాచౌదరి మీద నేను ఇచ్చిన సమాచారానికి కట్టుబడి వున్నాను. సీబీఐ విచారణను, ఈడీ విచారణను అడ్డుకోబోనని వైఎస్ చౌదరి పత్రికాప్రకటన చేస్తారా?



క్రిస్ట్మస్ సందర్భంగా స్థానిక మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో విజయసాయి రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏం ఎల్ ఏ లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయం మూసివేత

చీడికాడ : ఈ నెల 26వ తేదీ గురువారం తెల్లవారు జాము నుంచి సాయంత్రం మూడు గంటల వరకు మాడుగుల శ్రీమోద కొండమ్మ అమ్మవారి ఆలయాన్ని మూసివేస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి శ్రీనివాసశర్మ బుధవారం ఉదయం తెలిపారు. మూడు గంటల తరువాత

సంప్రోక్షణ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వ హించి సాయంత్రం 4గంటలకు అమ్మవారి పునరు దర్శనం కల్పిస్తామని శ్రీనివాసశర్మ తెలిపారు.

# విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా క్యాబినెట్ తీర్మానించాలి

**ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షులు ఎస్.ఎస్.శివశంకర్ డిమాండ్**

విశాఖపట్నం: విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా చేయడానికి రాష్ట్ర క్యాబినెట్ ఖచ్చితమైన నిర్ణయంతో తీర్మానం చేయాలని ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షులు ఎస్.ఎస్.శివశంకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖకు ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ నెల 27న అమరావతి లో నిర్వహించనున్న క్యాబినెట్ సమావేశంలో ఖచ్చితమైన నిర్ణయంతో తీర్మానం చేయాలని ఆయన కోరారు. అన్ని సదుపాయాలు గల విశాఖను క్యాపిటల్ సిటీగా చేయడం వలన ఉత్తరాంధ్ర తో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివ ృద్ధి చెందుతుందని తెలిపారు. అమరావతి లో రాజధాని పూర్తిగా నిర్మాణం జరగడానికి సుమారు 50 ఏళ్ళు పడుతుందన్నారు.

అమరావతి నదీ లోతట్టు ప్రాంతమని భవిష్యత్‌లో ప్రక ృతి విపత్తులు సంభవిస్తే భారీ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. జల,వాయు,రోడ్డు మార్గాల తో పాటు మంచి తీర ప్రాంతం,మౌలిక వసతులు కలిగిన విశాఖను రాజధాని గా చేయడం వలన రాష్ట్రానికి అత్యధిక మేలు జరుగుతుందని చెప్పారు. దేశంలో చాలాచోట్ల తీర ప్రాంతాలున్న జిల్లాలు శరవేగంగా అభివ ృద్ధి చెందాయన్నారు.

# బిజేపి ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ 95వ జయంతి



భీమునిపట్నం: మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయ్ 95వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో భీమిలి బిజేపి అర్బన్ అద్యక్షుడు డాక్టర్ ఎస్. వాయునందనరావు ఆద్వర్యంలో వార్డ్ లోఉన్న రోగులకు పాలు రొట్టెలు పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఆయణ మాట్లాడుతూ గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా ప్రతీ గ్రామానికి తారు రోడ్డులు వేయించారని అదే విదంగా వృద్దులకు,పేదలకు,అన్నపూర్ణ పథకం పెట్టారని తెలిపారు.

ఈ కార్యక్రమం లో హాస్పటల్ డాక్టర్ పూర్ణిమ ,హెడ్ నర్స్ రమ,బిజెపి నాయుకులు ఉప్పాడ అప్పారావు,కోరాడ శంకర రావు,ఆనందపురం మండల బి జే పి అద్యక్షుడు పి వి వి ప్రసాద్ పట్నాయక్, రాజ్ పురోహిత్ కుమార్, ముమ్మిడిశెట్టి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# పేదవారిని ఆదుకుంటున్న ఏపీ సీఎం



కాకినాడ: రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడి అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో మందిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సియం జగన్మోహన్ రెడ్డి ఆదుకుంటున్నారని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. బుధవారం కాకినాడలోని మంత్రి తన క్యాంప్ కార్యాలయంలో కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఇందులో కూచర్లపాటి లక్ష్మీనారాయణ రాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం 8 లక్షల రూపాయల ఎల్.ఓ.సి. పత్రాన్ని అందజేశారు. అలాగే ప్రత్తి వినోద్ కుమార్ కు 90 వేల రూపాయలు, ఆర్.ఎర్రబ్బాయికి లక్ష రూపాయలు, ఆడబాల వెంకట శ్రీనివాస్ (ఐ-న్యూస్ రిపోర్టర్)కు 1,59,000/- రూపాయల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పర్వదినాన మంత్రి గారి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేసిన చెక్కులు అందుకోవడం పట్ల లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇద్దరి లోకం ఒకటే మూవీ రివ్యూ



ఉయ్యాల జంపాల, సినిమా చూపిస్త మామ, కుమారి 21ఎఫ్ లాంటి వరుస హిట్లతో దూసుకుపోయిన యంగ్ హీరో రాజ్ తరుణ్. అయితే గత కొంత కాలం నుంచి సరైన హిట్ లేక వెనుకబడిపోయాడు ఈ యంగ్ హీరో. మరో వైపు అర్జున్ రెడ్డి లాంటి బ్లాక్ బస్టర్ హిట్‌తో పరిచయమైన షాలినీ పాండేకు.. మళ్లీ ఇంత వరకు ఆ రేంజ్ క్యారెక్టర్ పడలేదు. ఇలాంటి స్థితిలో వీరిద్దరి కలయికలో ఇద్దరిలోకం ఒకటే అనే ఫీల్ గుడ్ ఎంటర్టైనర్ లాంటి చిత్రం నేడు (డిసెంబర్) విడుదలైంది. మరి ఈ చిత్రం ఇద్దరికి ఎలాంటి ఫలితాన్ని మిగిల్చిందన్నది ఓ సారి చూద్దాం. వర్ష (షాలినీ పాండే) తన తాతలా పెద్ద యాక్టర్ కావాలని ప్రయత్నాలు చేస్తూ ఉంటుంది. ఆమెను పెళ్లి చేసుకోవాలని రాహుల్ (రాజా సిరివెన్నెల) మూడేళ్లుగా ఎదురుచూస్తూనే ఉంటాడు. తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ.. మహి (రాజ్ తరుణ్) ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ అవుతాడు. అతను తన తండ్రి గుర్తుగా ఆయన తీసిన ఫోటోలన్నంటిని ఓ ఆర్ట్ ఎగ్జిబిషన్ పెడతాడు. అందులో తన చిన్ననాటి ఫోటోను చూసి వర్ష గుర్తుపడుతుంది. అక్కడి నుంచి మహికి, వర్షకు పరిచయం ఏర్పడుతుంది. మహి-వర్షల మధ్య ఉన్న గతం ఏంటి? వారి పుట్టుకకు ఉన్న సంబంధమేంటి? మహికి ఉన్న గుండె సంబంధిత వ్యాధితో చివరకు ఏమైంది? హీరోయిన్ కావాలని వర్ష కన్న కలలు నిజమయ్యాయా? చిన్నతనం నుంచి వర్ష జ్ఞాపకాలతోనే ఉన్న మహి చివరకు ఏమయ్యాడు? చివరకు వీరిద్దరి లోకం ఒకటే ఎలా అయింది? అనే అంశాలకు సమాధానమే ఈ కథ. మహి, వర్షల పుట్టుకకు సంబంధించి ఇంట్రడక్షన్ ఇవ్వడంతో వీరిద్దరి ప్రయాణంపై అందరికీ ఓ ఆసక్తిని ఏర్పరుస్తుంది. హీరోయిన్ కావాలని వర్ష



ప్రయత్నించడం, తొక్కిన గడపల్లా ఆమెను తిరస్కరించడం లాంటి సీన్లతో ఫస్టాఫ్ అలా ముందుకు సాగుతుంది. ఆమెకు మహి పరిచయం అవడం, ఆపై సినిమాల్లో అవకాశం రావడంతో కథలో వేగం పెరిగినట్టు అనిపిస్తుంది. అయితే ఇలాంటి సీన్లు ఇప్పటికే చాలా చూసేశామనే ఫీలింగ్ కలిగే అవకాశముంది. ఎక్కడా కూడా ఒక్కటంటే ఒక్క కొత్త సీన్ పడ్డట్టు అనిపించకపోవడం మైనస్. అయితే కథలోని ఫీల్‌ను వర్ష-మహిలు పండించే ప్రయత్నం చేశారనిపిస్తుంది. తన ఆరోగ్యపరిస్థితి ఇంకా దిగజారడం.. అదే సమయంలో తన మనసులోని ప్రేమను చెప్పేందుకు మహి బయల్దేరడం లాంటి సీన్లతో ప్రథమార్థం ముగుస్తుంది. ఓవరాల్‌గా ఫస్టాఫ్ అందర్నీ మెప్పించే అవకాశముంది. తన పుట్టినరోజు సెలెబ్రేట్ చేసుకోవడానికి ఊటికి వెళ్లిన వర్ష కోసం.. మహి కూడా బయల్దేరడం లాంటి సీన్లతో ప్రథమార్థం గాడి తప్పినట్లు అనిపిస్తోంది. అక్కడ వర్ష-మహి మధ్య వచ్చే సీన్లు కొత్తగా లేకపోవడం మైనస్ అనుకుంటే.. అవి మరింత మెల్లగా సాగుతూ ప్రేక్షకుడికి సహన పరీక్షలా అనిపిస్తాయి. ఇక ఘాటు ముద్దు సీన్ల లెక్క కూడా ఎక్కువే అయిన ఫీలింగ్ కలుగుతుంది. ఈ సినిమా ఆసాంతం ఏ ఒక్క చోటా కొత్త సీన్ లేదే అన్న ఫీలింగ్ కలిగినా ఆశ్చర్యంలేదు. ప్రీ క్లైమాక్స్ వరకు కొంత ఫీల్‌ను లాక్కొచ్చినట్టు అనిపించినా.. చివరకు వచ్చే సరికి అది కూడా అంతగా కనెక్ట్ కాదేమోనన్న భావన కలుగుతుంది. అయితే క్లైమాక్స్‌ను కొంత భిన్నంగా




తెరకెక్కించడం కలిసొచ్చే అంశం. ఓ స్వచ్ఛమైన, అందమైన, నిజాయితీతో కూడిన ప్రేమకథను ఈ కాలంలో తీయాలనుకున్న దర్శకుడు జీఆర్ క ృష్ణకు హ్యాట్సాఫ్ చెప్పాలి. టర్కీ సినిమాకి రీమేక్ అయినా.. ఎక్కడా అలాంటి ఫీలింగ్ కలగదు. ఈ విషయంలో దర్శకుడి సక్సెస్ అయ్యాడనే చెప్పవచ్చు. అప్పుడెప్పుడో మణిరత్నం లాంటి దర్శకుడు క్లాసిక్ చిత్రాల మాదిరిగా.. తానూ ఓ గొప్ప ప్రేమకథ చిత్రాన్ని తీయాలనుకున్న తపన దర్శకుడిలో కనబడుతుంది. అయితే ఈ కథలో అంతటి ఫీల్ ఉన్నా.. ప్రేక్షకులకు అంతగా కనెక్ట్ కాకపోవచ్చు. ఈ కథలోని పాయింటే చిన్నది కావడంతో ఎంతసేపు అక్కడే గింగిరాలు తిరిగినట్టు అనిపించడంతో ప్రేక్షకుడికి విసుగుపుట్టే అవకాశం ఉంది. ఈ విషయంలో దర్శకుడు తన ప్రతిభకు ఇంకాస్త పదును పెడితే బాగుండనిపిస్తుంది. మొత్తానికి ఓ అందమైన ప్రేమకథను తెరకెక్కించాలన్న దర్శకుడి ప్రయత్నం దాదాపు సఫలమైనట్టు కనిపిస్తోంది.

# 'మత్తు వదలరా' మూవీ రివ్యూ



డైరెక్టర్, సంగీత దర్శకుడు, సింగర్, రచయిత, నిర్మాత, లైన్ ప్రొడ్యూసర్, కాస్ట్యూమ్ డిజైనర్ ఇలా ఆ కుటుంబంలో ఓ సినిమాకు ప్రధానమైన టెక్నీషియన్స్ అందరూ ఉన్నారు. కానీ ఒక్క హీరో తప్ప. ఇక ఇప్పుడు ఈ లోటు కూడా తీరబోతుంది. హీరో లేడనే లోటును భర్తీ చేయడానికి ఆకాశమంత ఆ కుటుంబం నుంచి కూడా ఓ వారసుడు వచ్చేశాడు. దిగ్గజ సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి చిన్న తనయుడు శ్రీసింహా హీరోగా అరంగేట్రం చేసిన చిత్రం 'మత్తు వదలరా'. రితేష్ రానా దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమా బుధవారం ప్రేక్షకులు ముందుకు వచ్చింది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌లతో చిత్రంపై భారీ అంచనాలే నమోదయ్యాయి. ఇక దాదాపు అందరు కొత్తవాళ్లతో ప్రయోగాత్మకంగా నిర్మించిన చిత్రం ఆడియన్స్‌ను ఏ మేరకు ఆకట్టుకుంది? అందరి అంచనాలను ఈ చిత్రం అందుకుందా? రాజమౌళి కుటుంబం నుంచి వచ్చిన నయా హీరో, మ్యూజిక్ డైరెక్టర్‌ను ప్రేక్షకులు ఆదరించారా? అనేది రివ్యూలో చూద్దాం.

బాబు మోహన్ (శ్రీసింహా), ఏసుదాస్ (సత్య), అభి (అగస్త్య)లు రూమ్‌మేట్స్. బాబు, ఏసుదాస్‌లు డెలీవరీ బాయ్స్‌గా పనిచేస్తూ చాలిచాలని జీతంతో కాలం వెల్లదీస్తుంటారు. అయితే జీతం, జీవితంపై అసహనం చెందిన బాబుకు ఏసుదాస్ ఓ ఉచిత సలహా ఇస్తాడు. ఆ సలహా పాటించిన బాబు అనుకోని చిక్కుల్లో పడతాడు. ఓ మర్డర్ కేసులో ఇరుక్కుంటాడు. ఈ కేసు నుంచి బయటపడటానికి, హత్యచేసింది ఎవరో తెలుసుకోవడానికి బాబు



చేసిన ప్రయత్నమే సినిమా కథ. అయితే ఈ కథలో రాజు (వెన్నెల కిశోర్), కానిస్టేబుల్ బెనర్జీ (బ్రహ్మాజీ), మైరా, తేజస్వి (అజయ్)లు ఎందుకు ఎంటర్ అవుతారు? అసలు ఆ హత్య ఎవరు చేశారు? ఏసుదాస్ ఇచ్చిన ఆ ఉచిత సలహా ఏంటి? మూవీ టైటిల్‌తో కథకు ఉన్న సంబంధం ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

రాజమౌళి కుటుంబం నుంచి వచ్చిన వారసుడు శ్రీసింహా తన తొలి సినిమాతోనే అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. భయం, కోపం, ఫ్రస్టేషన్స్, ఆనందం ఇలా సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలో హీరో పలికించాల్సిన అన్ని భావాలను అవలీలగా పలకించాడు. ఇక ఈ సినిమాతో టాలీవుడ్‌కు నటనపరంగా మరో హీరో దొరికినట్లే. ఇక సత్య కామెడీ టైమింగ్ థియేటర్‌లో నవ్వులు పూయిస్తుంది. ఏ సమయంలో కూడా సత్య కామెడీ చికాకు తెప్పించదు. సినిమాకు సత్య కామెడీ మరింత బూస్టప్‌గా నిలిచింది. వెన్నెల కిశోర్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ సినిమాలో ఎవరూ ఊహించని వినూత్న పాత్ర పోషించిన వెన్నెల కిశోర్ తన అనుభవంతో అవలీలగా నటించాడు. అగస్త్య, తదితర నటులు తమ పరిధిమేరకు ఆకట్టుకున్నారు.

ప్రస్తుతం ఈ పద్య భావాన్ని మ్యూజిక్‌డైరెక్టర్ ఎమ్ఎమ్ కీరవాణి పూర్తిగా ఆస్వాదిస్తున్నాడు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే ఒకే చిత్రంతో తన ఇద్దరు కుమారులు టాలీవుడ్ అరంగేట్రం చేసి ఆకట్టుకున్నారు. మెప్పించారు. ప్రశంసలు అందుకుంటున్నారు. దీంతో కీరవాణి కుటుంబం డబుల్ హ్యాపీ అని చెప్పవచ్చు. నటుడిగా శ్రీసింహా, మ్యూజిక్ డైరెక్టర్‌గా కాల భైరవలు తమ తొలి సినిమాతో రాజమౌళి కుటుంబానికి ఎలాంటి మచ్చ తీసుకరాలేదు. వీరిద్దరితో ఆ కుటంబం కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఇక ఈ సినిమాకు ప్రధాన బలం కథ, కథనం. ఈ రెండు విషయాల్లో చిత్ర యూనిట్ ముఖ్యంగా దర్శకుడు ఎక్కడా తడబడలేదు. తెర మీద ఆట ప్రారంభమైన 15 నిమిషాల్లోనే సినిమా నేరుగా అసలు కథలోకి ప్రవేశిస్తుంది. సస్పెన్స్, థ్రిల్లర్, కామెడీ ఈ మూడు అంశాలను ప్రధానంగా తీసుకుని కథ ఎక్కడా డీవియేట్ కాకుండా డైరెక్టర్ జాగ్రత్తలు తీసుకున్నాడు. నెక్ట్స్ ఏం జరుగుతుంది అనే ఉత్సాహం, ఆసక్తి సగటు ప్రేక్షకుడికి కలిగించడంతో పాటు ఆరోగ్యకరమైన కామెడీ అందించడంలో దర్శకుడు విజయవంతమయ్యాడు. కమర్షియల్ హంగుల జోలికి పోకుండా కథానుగుణంగా సినిమాను ముందుకు నడిపించాడుదర్శకుడు రితేష్ రానా. క్లైమాక్స్ వరకు కూడా సస్పెన్స్‌ను రివీల్ కాదు. అంతేకాకుండా ఎవరి ఊహకందని కామెడీ క్లైమాక్స్‌తో సినిమా ముగుస్తుంది.



సంగీతదర్శకుడిగా మరో అవతారం ఎత్తిన సింగర్ కాల భైరవ తన తొలి సినిమాలోనే తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేశాడు. ఈ మూవీకి మరో మేజర్ ప్లస్ పాయింట్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్. సినిమాలో వచ్చే ప్రతీ సిచ్యూవేషన్‌కు తగ్గట్టు వినూత్న రీతిలో కొత్త బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అందించాడు ఈ యువ సంగీత దర్శకుడు. ముఖ్యంగా కామెడీగా వచ్చే కొన్ని సౌండ్స్ కేక అని చెప్పాలి. ఇక దర్శకుడు ఆలోచనలను తెరమీద ద ృశ్యరూపంలో ఎలాంటి గందరగోళం లేకుండా చాలా చక్కగా ప్రజెంట్ చేశాడు సినిమాటోగ్రఫర్. విజువలైషన్స్ కూడా చాలా కొత్తగా వండర్‌గా అనిపిస్తుంది. ఎడిటింగ్, నిర్మాణవిలువలు సినిమాకు తగ్గట్టు ఉన్నాయి.

ఇక ఒక్క మాటలో చెప్పాలంటే కొత్తదనం కోరుకునే వారికి ఈ సినిమా సూపర్బ్‌గా నచ్చుతుంది. వినూత్న కథలను, కొత్త కాన్సెప్ట్‌లను ఎల్లప్పుడూ ఎంకరేజ్ చేసే తెలుగు ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఎలా రిసీవ్ చేసుకుంటారో వేచి చూడాలి. ఫైనల్‌గా కొత్త వాళ్లు.. కొత్త ప్రయత్నం.. కొత్తగా, గ'మ్మత్తు'గా ఉంది.






## ఘనంగా సర్వసిద్ధి జన్మదిన వేడుకలు

- పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ
- ముఖ్య అతిథులుగా వంశీకృష్ణ, మళ్ల విజయప్రసాద్



విశాఖ సిటీః క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ అభిమానులు, నాయకులు మధ్య క్రిస్మస్ కేక్ కట్ చేసి పరస్పరం శభాకాంక్షలు తెలుపుకున్నారు.

అనంతరం విశాఖపట్నం 36వ వార్డ్ వైసీపీ నాయకులు సర్వసిద్ధి ఉమా మహేశ్వరరావు జన్మదిన వేడుకలలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, వెస్ట్ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మల్ల విజయప్రసాద్ పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా పేదలకు పళ్ళు, దుప్పట్లు పంపిణీ చేశారు. వంశీక ృష్ణ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని, ఆ దేవుని ఆశీస్సులు పొంది మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సచిన్‌కు భద్రత కుదింపు



ముంబై : క్రికెట్ దేవుడు, భారతరత్న సచిన్ టెండూల్కర్‌కు ఉన్న ఎక్స్ కేటగిరీ భద్రతను మహారాష్ట్ర ప్రభుత్వం కుదించింది. అంటే ఇప్పటి నుంచి సచిన్‌కు 24 గంటల సెక్యూరిటీ ఉండదు. కానీ ఎస్కార్ట్ సదుపాయం ఉంటుంది. ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే కుమారుడు, ఎమ్మెల్యే ఆదిత్య థాక్రేకు మాత్రం భద్రతను పెంచారు. ఆదిత్యకు ఇప్పుడున్న వై ప్లస్ సెక్యూరిటీ నుంచి జెడ్ ప్లస్‌కు పెంచారు. ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం ఆయా వ్యక్తులకున్న ముప్పును పరిగణనలోకి తీసుకొన్న తర్వాత ఈ విషయంపై ఏర్పాటైన కమిటీ బుధవారం సమావేశమై ఈ నిర్ణయాలను తీసుకొంది. బీజేపీ నేత ఏక్‌నాథ్ ఖడ్సేకు ఉన్న వై సెక్యూరిటీని పూర్తిగా తొలగించారు. ఇకపై ఆయనకు ఎలాంటి భద్రత ఉండదు. మరో బీజేపీ నేత, ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ రామ్ నాయక్‌కు జెడ్ ప్లస్ నుంచి ఎక్స్ కేటగిరీకి మార్చారు. కాగా మహారాష్ట్రలో 97 మందికి ఇలాంటి భద్రతా సదుపాయాలు ఉండగా, 29 మందికి భద్రతా కేటగిరీలో మార్పులు చేశారు.

## గ్రహణం సందర్భంగా శ్రీ శారదాపీఠ దర్శనాలు నిలిపివేత


### సంప్రోక్షణ అనంతరం పునర్దర్శనం




విశాఖపట్నం : గురువారం 26.12.2019న సూర్యగ్రహణం సందర్భముగా విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి భక్తులకు, పీఠం యొక్క భక్తులకు దర్శనాలు నిలిపివేస్తున్నట్లు పీఠ నిర్వహణ వర్గాలు తెలిపాయి. సకల దేవతా మూర్తుల సంప్రోక్షణ అనంతరం అదే రోజు సాయంత్రం 5 గంటల నుండి దేవతా మూర్తులను దర్శించుకోవచ్చునని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ ఆస్తులను ప్రజలే రక్షించుకోవాలి

### ఆందోళనల కారణంగా ఆస్తుల నష్టం



లఖ్నవూ: పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చోటుచేసుకున్నాయి.. ఆందోళనల కారణంగా చాలా చోట్ల ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లుతోంది. ముఖ్యంగా ఉత్తర్రపదేశ్‌లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో ఆందోళనలపై ప్రధాని మోదీ స్పందించారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన బాధ్యత ప్రజలదేనని అన్నారు . లఖ్నవూలోని లోక భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ.. 'ప్రజా ఆస్తులను పరిరక్షించాలి గానీ, వాటిని ధ్వంసం చేయకూడదు. వదంతులను నమ్మి ఇలాంటి చర్యలకు పాల్పడొద్దు. ఆందోళన పేరుతో హింసకు పాల్పడుతూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారు ఒక్కసారి తాము చేస్తున్నది సరైందా కాదా అని ఆత్మ పరిశీలన చేసుకోవాలి . ఆందోళనకారులను నేను కోరేది ఒక్కటే.. మంచి రోడ్లు, సదుపాయాలు, సరైన పారిశుద్ధ్య వ్యవస్థ ప్రతి పౌరుడి హక్కు అయితే వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత కూడా ప్రజలదే. నాణ్యమైన విద్య మన హక్కు. అలాగే విద్యాసంస్థల భద్రత మన బాధ్యతే. దేశంలో భద్రమైన వాతావరణం మన హక్కు. అలాగే పోలీసుల కర్తవ్యాన్ని గౌరవించడం మన బాధ్యతే అవుతుంది' అని మోదీ చెప్పుకొచ్చారు . అంతకుముందు లోక్ భవన్ లో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయీ విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు . వాజ్ పేయీ మెడికల్ యూనివర్శిటీకి శంకుస్థాపన చేశారు .



## దేశం కోసం నవ్వుతూ పనిచేయాలి

### : ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

తెలంగాణ : తెలంగాణ రాజధాని హైదరాబాద్ లోని సరూర్ నగర్ లో ఆర్ఎస్ఎస్ సార్వజనికోత్సవ సభ కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని విజయ్ సంకల్ప్ పేర నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సేవకులు పథసంచలన్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగిస్తూ. సంఘ్ కార్యకర్తలు ఎల్లప్పుడూ దేశ విజయాన్ని కోరుకుంటారన్నారు. వ్యక్తిగత స్వార్థం విడనాడి దేశంకోసం నవ్వుతూ పనిచేయాలని సంఘ్ సేవలకు పిలుపునిచ్చారు. ధర్మ విజయం ఉత్కృష్టమైనదిగా భగవత్ పేర్కొన్నారు. ఇందులో వ్యక్తులు కష్టపడుతూ ఇతరుల కష్టాలను తీరుస్తారని వివరించారు.

### దేశ అభివృద్ధి పథానికి మార్గదర్శకుడు

## అటల్ బిహారీ వాజ్‌పేయి

### ఘనంగా 95వ జయంతి వేడుకలు




లాసన్స్ బే కాలనీః స్వర్ణ చతుర్భుజి, సర్వ శిక్ష అభియాన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, స్వజల ధార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టెలికాం రంగాలలో సంస్కరణలు, పోక్రాన్ అణు పరీక్షలు తదితరాలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లిన మహనీయుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖ మాజీ ఎంపీ డాక్టర్ కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు. బుధవారం విశాఖ నగరంలోని లాసన్స్ బేకాలనీలో గల భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అటల్ బిహారి వాజపేయి గారి 95వ జయంతి కార్యక్రమం జరిగింది. నగర అధ్యక్షులు వీ నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖ మాజీ ఎంపీ డాక్టర్ కంభంపాటి హరిబాబు, బీజేపీ మైనారిటీ మోర్చా జాతీయ కార్యదర్శి షేక్ బాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ వాజపేయి చేసిన సుపరిపాలనను గుర్తు చేసారు. ఆ మహనీయునికి గుర్తుగా డిసెంబర్ 25వ తేదీని ప్రతి సంవత్సరం సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేసారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ సందర్భంగా షేక్ బాజీ మాట్లాడుతూ వాజపేయి జీవిత విశేషాలను అందరికి తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు పి.వి. చలపతిరావు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, సింహాద్రి, నగర ప్రధాన కార్యదర్శి వీ రవీంద్ర రెడ్డి, ఎ. కేశవకాంత్, దామోదర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం విచ్చేసిన గౌ. రాజ్య సభ సభ్యుడు విజయసాయి రెడ్డికి విమానాశ్రయంలో ఎమ్మెల్యేలు మరియు పార్టీ నాయాకులుతో కలిసి స్వాగతంపలికిన మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ మళ్ల విజయ ప్రసాద్

## కులం, మతం ఆధ్యాత్మికత అడ్డురాదు

### మానవతా విలువలు పెంపొందించాలి

### ఘనంగా శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం 18వ వార్షికోత్సవం

### పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి



భీమునిపట్నం: స్థానిక బీచ్ రోడ్‌లో ఉన్న శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం 18వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులం, మతం ఆధ్యాత్మికత అడ్డురాదని మనిషి ఈశ్వరేచ్ఛ కలిగి వుండాలని, మనిషి సుఖంగా ఉండాలంటే ఆధ్యాత్మికతతో ఉండాలని జాతి, కుల, మత, స్త్రీ పురుష, ధనిక అనే భేదం లేకుండా మత సామర్థ్యాన్ని పెంపొందించే విదానంలో మానవ మనుగడ వుండాలని, జీవన విధానంలో ఆరోగ్యం, ఆనందం, సంతోషం దృష్టితో జీవించడానికి అవసరమైన జ్ఞానాన్ని ప్రసాదించి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి అలజడి అశాంతి అనారోగ్యం నుండి మానవతా విలువలు పెంపొందించాలని అన్నారు.

అనంతరం 45 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి ఒక దుప్పటి, ఐదు కేజీల బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గీతం విద్యా సంస్థల చైర్మన్ ఎం. భరత్, వేదాంత ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు ఎస్ వి సత్యనారాయణ,ఎం.వి. సుబ్బరాజు మాదవి దంపతులు, కన్వీనర్ డాక్టర్ పింగళి ఆనంద్ కుమార్, డి. సీతారామరాజు, డి.వి. నారాయణ రావు, పి.వి. రామారెడ్డి, డి. బంగారు రాజు, ఎన్.టి.వి. ప్రసాద రాజు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్‌టీ సమస్యల పరిష్కారానికి కమిటీ!

న్యూఢిల్లీ : వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) చెల్లింపుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, పరిష్కరించేందుకు సమస్యల పరిష్కార కమిటీ (జీఆర్‌సీ)ని ఏర్పాటు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. విధానపరమైన ఇబ్బందులతో పాటు ఆదాయపు పన్ను సంబంధిత సమస్యలను కూడా పరిష్కరించేందుకు దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశం ఈ నెల 18న జరిగిన సంగతి తెలిసిందే. పన్ను చెల్లింపుదారుల సమస్యల పరిష్కారం కోసం ఓ నిర్మాణాత్మక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ఈ మండలి నిర్ణయించింది. ఆ విషయాన్ని సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసింది. ఈ నేపథ్యంలో జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జీఆర్‌సీల ఏర్పాటుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం నోటిఫికేషన్ ఇచ్చినట్లు సమాచారం.

### మోదీ మాటిస్తే

## సాధించి తీరుతారు

### కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్

న్యూఢిల్లీ: 'ప్రధాని మోదీ ఒకసారి చేస్తానని మాట ఇస్తే...అది సాధించి తీరుతారు' అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ప్రశంసలు కురిపించారు. చెప్పింది చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా అటల్ బిహారీ యోజన కార్యక్రమాన్ని బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ, కేంద్ర మంత్రివర్గంలో ఉన్న వారందరి కంటే తనకు ప్రధాని మోదీ ఎక్కువకాలంగా తెలుసునని అన్నారు. ఏదైనా చేస్తానని మోదీ చెబితే దాన్ని సాధించి తీరుతారని, అదే ఆయనలోని ప్రత్యేకత అని కొనియాడారు. దేశం ఏయే రంగాల్లో వెనుకబడిందో గుర్తించి ఆయా రంగాలను ప్రధాని ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు.

రోహటంగ్ టన్నెల్ నిర్మాణానికి అటల్ బిహారీ వాజ్‌పేయి 18 ఏళ్ల క్రితమే గుర్తించి, అందుకు తగిన ఆదేశాలిచ్చారని, ఆ టన్నెల్ ఇప్పుడు దాదాపు పూర్తి కావచ్చిందని, ఆగస్టు నుంచి రాకపోకలు ప్రారంభమవుతాయని రాజ్‌నాథ్ చెప్పారు. టన్నెల్ నిర్మాణంలో బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) చేసిన క ృషిని ఆయన ప్రశంసిస్తూ, నిర్దేశించిన మొత్తం కంటే తక్కువ ఖర్చుతోనే బీఆర్ఓ టన్నెల్ నిర్మాణం జరుపుతోందన్నారు. రూ.4,000 కోట్లు కేటాయిస్తే, రూ.1,000 కోట్లు తక్కువకే నిర్మాణం పూర్తవుతోందని ఆయన చెప్పారు. ఈ టన్నెల్ నిర్మాణం జాతీయ భద్రతకు కీలకమే కాకుండా, లెహ్-మనలి మధ్య దూరం 46 కిలోమీటర్లు తగ్గిపోతుందని అన్నారు. ఈ టన్నెల్‌కు వాజ్‌పేయి పేరు పెడతామని తెలిపారు. అటల్ బిహారీ యోజన, అటల్ టన్నల్ నిర్మాణం దేశం ఆయనకు ఇచ్చే ఘననివాళిగా రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com